45	7/3	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-384	43	గుబాల శ్రీనివాస్ తండ్రి బాలరాజు	సిమెంటు రేకుల ఇల్లు సిమెంటురేకుల షెడ్	సిమెంటు రేకుల బాత్‌రూమ్ (పైకప్పు లేదు)	ఖాళీస్థలం	దారి	కోట్ల సత్యనారాయణ	కోట్ల శ్రీను	తాటి-9, సీతాఫలం-2
46	8/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-200	44	శీలం వెంకట కోటిరెడ్డి తండ్రి వెంకటరామిరెడ్డి	తాటాకుల ఇల్లు జనప రేకుల ఓపెన్ షెడ్	సిమెంటు రేకుల బాత్‌రూమ్	ఖాళీస్థలం	దారి	ఉయికా సుబ్బమ్మ	కోట్ల సత్య నారాయణ	గానుగ-1, తాటి-4
47	8/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-496	45	ఉయికా సుబ్బమ్మ భర్త రాముడు	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల షెడ్‌సిమెంటు రేకుల వంట షెడ్	ఖాళీస్థలం	దారి	పిల్లా వెంకయ్య	శీలం వెంకట కోటిరెడ్డి	వేప-2, తాటి-3
48	8/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-68/6	46	పిల్లా వెంకయ్య తండ్రి కన్నయ్య	తాటాకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	ఖాళీస్థలం	దారి	ఉయికా లక్ష్మణరావు	ఉయికా సుబ్బమ్మ	
49	8/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-69	47	ఉయికా లక్ష్మణరావు తండ్రి రాముడు	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్‌సిమెంటు రేకుల వంటషెడ్ (గోడలు లేవి) ప్రహరీగోడసిమెంటు రేకుల ఓపెన్ షెడ్	ఖాళీస్థలం	దారి	దారి	పిల్లా వెంకయ్య	మంజలర్ వేప-3, జామ-1, సీతాఫలం-2, మామిడి-1
50	8/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-180	48	ముర్రం రాజులు తండ్రి చిన్నప్పారావు	తాటాకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	రచ్చబండ	దారి	ఉయికా జయరాజు	ఖాళీస్థలం	కొబ్బరి-1
51	8/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-181	49	ఉయికా జయరాజు తండ్రి కన్నయ్య	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	ఖాళీస్థలం	దారి	పిల్లా శివాజీ	ముర్రం రాజులు	సీతాఫలం-3
52	8/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-243	50	పిల్లా శివాజీ తండ్రి రాముడు	తాటాకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	ఖాళీస్థలం	దారి	ఉయికా శ్రీను	ఉయికా జయరాజు	వేప-1, తాటి-3
53	8/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-182 1-183	51	ఉయికా శ్రీనివాస్ తండ్రి జోగయ్య ఉయికా సీతమ్మ భర్త జోగయ్య	తాటాకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	ఖాళీస్థలం	దారి	ముత్యాల వెంకయ్య	పిల్లా శివాజీ	పనస-1, తాటి-8, సీతాఫలం-1
54	8/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)		52	ముత్యాల వెంకన్న తండ్రి శిరాజు	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల పశువుల పాక	ఖాళీస్థలం	దారి	పిల్లా లక్ష్మయ్య	ఉయికా సీతమ్మ	
55	8/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-184	53	పిల్లా లక్ష్మయ్య తండ్రి వీరయ్య	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	ఖాళీస్థలం	దారి	ముత్యాల శ్రీనివాసు	ముత్యాల వెంకన్న	నిమ్మ-1
56	8/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	4-447	54	ముత్యాల శ్రీనివాస్ తండ్రి వెంకటేశ్వర్లు	సిమెంటు రేకుల ఇల్లు	పశువుల పాక	ఖాళీస్థలం	దారి	ముత్యాల వెంకటే శ్వర్లు	పిల్లా లక్ష్మయ్య	తాటి-5, జామ-2, సీతాఫలం-1
57	8/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-289	55	ముత్యాల వెంకటే శ్వర్లుతండ్రి అప్పారావు	తాటాకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల పశువుల పాక	ముత్యాల గోపాలకృష్ణ	దారి	ముత్యాల సత్యనారాయణ	ముత్యాల శ్రీనివాసు	నిమ్మ-1, సీతాఫలం-3, జామ-1
58	8/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)		56	ముత్యాల గోపాలకృష్ణ తండ్రి వెంకటేశ్వర్లు	తాటాకుల ఇల్లు	-	ఖాళీస్థలం	ముత్యాల వెంకటే శ్వర్లు	ముత్యాల సత్యనారాయణ	ముత్యాల శ్రీనివాసు	సీతాఫలం-2
59	7/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-281	57	లింగం మంగమ్మ భర్త సత్యనారాయణ	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	దారి	ముత్యాల వెంకన్న	రోడ్	కోట్ల మహా లక్ష్మయ్య	జామ-1
60	7/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-281	58	కోట్ల మహాలక్ష్మయ్య తండ్రి రమణయ్య	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	దారి	ముత్యాల వెంకన్న	లింగం మంగమ్మ	కోట్ల రమణమ్మ	నిమ్మ-1
61	7/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-187	59	కోట్ల రమణమ్మ భర్త లక్ష్మణరావు	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	దారి	ముత్యాల వెంకన్న	కోట్ల రమణమ్మ	ఖాళీస్థలం	సీతాఫలం-3
62	7/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-188	60	కోట్ల పాయిరాజ్ తండ్రి లక్ష్మణరావు	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	దారి	కోట్ల రమణమ్మ	ఖాళీస్థలం	ముత్యాల సత్యనారాయణ	తాటి-2
63	7/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-189	61	ముత్యాల సత్యనారాయణ తండ్రి చంద్రయ్య	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్‌లు-2	దారి	ఖాళీస్థలం	కోట్ల పాయిరాజు	ముత్యాల చంద్రయ్య	సీతాఫలం-6, జామ-1, నిమ్మ-1, మామిడి-1, రేగు-2, ఉసిరి-1
64	7/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-13	62	ముత్యాల చంద్రయ్య తండ్రి లక్ష్మయ్య	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	దారి	ఖాళీస్థలం	ముత్యాల సత్యనారాయణ	పూసం రాజు	సీతాఫలం-8, కొబ్బరి-1, మామిడి-4, నిమ్మ-1
65	7/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-111	63	పూసం రాజు తండ్రి లక్ష్మయ్య	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల ఓపెన్ షెడ్	దారి	ఖాళీస్థలం	ముత్యాల చంద్రయ్య	పూసం సతీష్	టేకు-1
66	7/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-112	64	పూసం సతీష్ తండ్రి లక్ష్మయ్య	తాటాకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్ (పైకప్పు లేదు)	దారి	ఖాళీస్థలం	పూసం రాజు	పూసం సీతమ్మ	
67	7/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-113	65	పూసం సీతమ్మ భర్త లక్ష్మయ్య	తాటాకుల ఇల్లు	-	దారి	ఖాళీస్థలం	పూసం సతీష్	ఖాళీస్థలం	
68	7/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-70	66	గుబాల క్షేత్రరాజు తండ్రి కృష్ణ	సిమెంటు రేకుల ఇల్లు	-	దారి	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	
69	7/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-114	67	ముత్యాల రమణమ్మ భర్త నాగేశ్వరరావు	పెంకుటిల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	దారి	కొప్పర్తి గంగమ్మ	గుబాల క్షేత్రరాజు	ఖాళీస్థలం	గానుగ-1, నేరేడు-1
70	7/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	3/182/1	68	మాచిన శ్రీకాంత్ తండ్రి సత్యనారాయణ	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్‌సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందువైపు)	దారి	మాచిన సత్యనారాయణ	ఖాళీస్థలం	కోట్ల రంగారావు	గానుగ-2, వేప-1, తాటి-4
71	7/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-115	69	మాచిన సత్యనారాయణ తండ్రి శేషయ్య	తాటాకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	మాచిన శ్రీకాంత్	భీమరాజు బంగారయ్య	ఖాళీస్థలం	కోట్ల రంగారావు	గానుగ-3
72	7/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-120	70	కోట్ల రంగా రావు తండ్రి ఆనందరావు	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్‌సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందువైపు) సిమెంటు రేకుల ఓపెన్‌షెడ్, టాయిలెట్, ప్రహరీగోడ	దారి	కోట్ల శ్రీనివాస్	మాచిన శ్రీకాంత్	ఖాళీస్థలం	వేప-1, తాటి-8, దానిమ్మ-1, మామిడి-3, జామ-1, కొబ్బరి-2
73	7/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-20/A	71	కోట్ల శ్రీనివాస్ తండ్రి వెంకటరమణ	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల ఓపెన్‌షెడ్ (ముందువైపు) సిమెంటు రేకుల బాత్‌రూమ్	దారి	వడ్లపు వెంకటే శ్వర్లు	భీమరాజు నరసింహ రావు	పాడి పాపారావు	జామ-2, దానిమ్మ -2, మామిడి-1, సీతాఫలం-2 వేప-1, గానుగ-1
74	7/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-124	71ఎ	కోట్ల రమణమ్మ భర్త పెద రమణయ్య	సిమెంట్ రేకుల ఇల్లు	సిమెంట్ రేకుల షెడ్	దారి	కోట్ల శ్రీనివాస రావు	కోట్ల చిన్న రంగారావు	వడ్లపు వెంకటే శ్వర్లు	
75	7/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-212/ఎ	72	వడ్లపు వెంకటేశ్వర్లు తండ్రి సుందరరాముడు	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందువైపు) సిమెంటు రేకుల బాత్‌రూమ్	దారి	దారి	దారి	కోటేలం పాడి హరికృష్ణ	మామిడి-1, జామ-1, సీతాఫలం-1, నిమ్మ-2
76	7/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-46	73	దాసుకొండ సూర్యనారాయణ తండ్రి లక్ష్మణరావు	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల ఓపెన్‌షెడ్	భీమరాజు నరసింహ రావు	దారి	ఖాళీస్థలం	దారి	జామ-1, సీతాఫలం-3, నిమ్మ-1
77	7/1	పట్టా భూమి (ప్రభుత్వ. మెరక)	1-25/ఎ	74	భీమరాజు నరసింహారావు తండ్రి కృష్ణ	తాటాకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	మాచిన సత్య నారాయణ	దాసుకొండ సూర్య నారాయణ	ఖాళీస్థలం	దారి	తాటి-5
78	7/1	పట్టా భూమి (ప్రభుత్వ	1-219	75	కోసెం గంగాభవాని భర్త వెంకటరమణ	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	ముత్యాల రమణమ్మ	ఖాళీస్థలం	దారి	ఖాళీస్థలం	తాటి-20, కొబ్బరి-1,

(మిగతా VIIIవ పేజీలో...)

(VIIవ పేజీ తరువాయి...)

		మెరక)					బోర్‌వెల్					సీతాఫలం-1, జామ-2
79	7/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-280	76	పిల్లా కన్నమ్మ తండ్రి కన్నయ్య	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల వంటషెడ్	ఖాళీస్థలం	కొల్లి వెంకటేశ్వర్లు	ఖాళీస్థలం	దారి	వేప-1, జామ-1, మునగ-2, సీతాఫలం-1
80	7/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-233	77	కొల్లి వెంకటేశ్వర్లు తండ్రి కేశవులు	పెంకుటిల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్ పశువుల పాక సిమెంటు రేకుల షెడ్	పిల్లా కన్నమ్మ	దారి	కొల్లి భారతి	దారి	గానుగ-4, మామిడి-2, పనస-1, జామ-1, మునగ-1, సీతాఫలం-1
81	7/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-239	78	కొల్లి నాగభారతి దేవి తండ్రి వెంకటేశ్వర్లు	సిమెంటు రేకుల ఇల్లు (కొత్తగా నిర్మాణంలో ఉన్నది)	సిమెంటు రేకుల షాపు ఆధీన బాత్‌రూమ్ లోపల, ప్రహరీ (ఒక్క వైపు)	ఖాళీస్థలం	దారి	కొల్లి రాముడు	కొల్లి వెంకటేశ్వర్లు	వేప-1, బత్తాయి-2, సీతాఫలం-1, మునగ-2
82	7/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-55	79	కొల్లి రాముడు తండ్రి శేషయ్య	పెంకుటిల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్‌సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందువైపు) (నిర్మాణంలో ఉన్నది) సిమెంటు రేకుల వంటషెడ్ (వెనుక వైపు)	ఖాళీస్థలం	దారి	వడ్డవల్లి అంజన్‌రావు	కొల్లి నాగభారతిదేవి	నిమ్మ-1, సీతాఫలం-3
83	7/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	2-234	80	వడ్డవల్లి అంజనరావు తండ్రి వెంకటేశ్వర్లు	ఆర్‌సీసీ బిల్డింగ్	సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందువైపు) సిమెంటు రేకుల షెడ్ (వెనుక వైపు) బోర్‌వెల్, ప్రహరీగోడ పశువుల పాక నాడ్	ఖాళీస్థలం	దారి	వడ్డవల్లి వినోద్ కుమార్	కొల్లి రాముడు	వేప-1, రావి-1, తాటి-1, సీతాఫలం-5, జామ-1, మామిడి-1, నిమ్మ-1
84	7/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-235	81	వడ్డవల్లి వినోద్ కుమార్ తండ్రి అంజన్‌రావు	ఆర్‌సీసీ బిల్డింగ్	ముందు వైపు గోడ సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందు వైపు -నిర్మాణంలో ఉన్నది)సంపు	ఖాళీస్థలం	దారి	ముత్యాల సత్యవతి	వడ్డవల్లి అంజనరావు	సీతాఫలం-1
85	7/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-237	82	ముత్యాల సత్యవతి భర్త సుబ్బారావు	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందు వైపు) సిమెంటు రేకుల బాత్‌రూమ్	ఖాళీస్థలం	దారి	కొల్లి నరసింహారావు	వడ్డవల్లి వినోద్ కుమార్	వేప-1, సీతాఫలం-1, జామ-2, నిమ్మ-1
86	7/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-142	83	కొల్లి నరసింహారావు తండ్రి సత్యం	పెంకుటిల్లు	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (వెనుక వైపు) సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల షెడ్ (ముందు వైపు) సిమెంటు రేకుల షెడ్	ఖాళీస్థలం	దారి	బొర్రా వెంకటేశ్వర్లు	ముత్యాల సత్యవతి	సీతాఫలం-1
87	7/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	2-239 1-301	84	బొర్రా రామారావు తండ్రి సత్యనారాయణ బొర్రా వెంకటేశ్వర్లు తండ్రి సత్యనారాయణ	పెంకుటిల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్‌లు-2 సిమెంటు రేకుల వంటషెడ్ సిమెంటు రేకుల షెడ్	ఖాళీస్థలం	దారి	బొర్రా సత్యనారాయణ	కొల్లి నరసింహారావు	నిమ్మ-1, సీతాఫలం-1
88	7/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	2-238	85	బొర్రా సత్యనారాయణ తండ్రి నారయ్య	సిమెంటు రేకుల షెడ్, పశువుల పాక	--	ఖాళీస్థలం	బొర్రా రామారావు	ముత్యాల వెంకన్న	ఖాళీస్థలం	
89	7/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	2-290	86	రేవు దుర్గా ప్రసాద్ తండ్రి రమేష్(లేటు) రేవు విజయలక్ష్మి తండ్రి రమేష్(లేటు)	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్ రూమ్ సిమెంటు రేకుల ఓపెన్ షెడ్	ముత్యాల వెంకన్న	దారి	ఆర్ అండ్ బి రోడ్	బొర్రా వెంకటేశ్వర్లు	జామ-1
90	7/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-294	87	ముత్యాల వెంకన్న తండ్రి శ్రీరాజా	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందువైపు) సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (బెస్ షాపు) సిమెంటు రేకుల ఓపెన్ షెడ్-సైడ్	కొల్లి రమణమ్మ	రేవు దుర్గా ప్రసాద్	ఆర్ అండ్ బి రోడ్	బొర్రా సత్యనారాయణ	వేప-2, జామ-1, సీతాఫలం-2, నిమ్మ-2, మామిడి-2
91	..	-	1-293	87ఎ	ముత్యాల గంగమ్మ భర్త అప్పారావు	సిమెంటు రేకుల ఇల్లు	-	..	-	..	-	-
92	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-94	88	కొల్లి శేఖర్ తండ్రి రంగారావు	తాటాకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్ పైకప్పు లేదు	ఖాళీస్థలం	ఖాళీస్థలం	రోడ్	కొల్లి సతీష్	
93	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-393	89	కొల్లి సతీష్‌కుమార్ తండ్రి శ్రీనివాసరావు	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్	ఖాళీస్థలం	ముత్యాల లక్ష్మణరావు	కొల్లి శేఖర్	-	
94	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)		90	గుబ్బల సతీష్ కుమార్ తండ్రి కృష్ణ	సిమెంటు రేకుల ఇల్లు	-	ఖాళీస్థలం	గుబ్బల ఏసురాజా	కొల్లి సతీష్ కుమార్	ఖాళీస్థలం	
95	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-202	91	బుదగట్ల హరిబాబు తండ్రి కామేశ్వరరావు	సిమెంటు రేకుల ఇల్లు	-	ఖాళీస్థలం	కుంజా ముత్తయ్య	దారి	గుబ్బల లక్ష్మణ రావు	
96	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-74/2	92	గుబ్బల ఏసురాజా తండ్రి ముత్యాలరావు	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందువైపు) సిమెంటు రేకుల బాత్‌రూమ్	గుబ్బల సతీష్ కుమార్	ముత్యాల రాజ్ కుమార్	ముత్యాల లక్ష్మణరావు	బుదగట్ల హరిబాబు	
97	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-141	93	ముత్యాల లక్ష్మణ రావు తండ్రి నాగరాజా	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందువైపు) సిమెంటు రేకుల బాత్‌రూమ్	కొల్లి సతీష్ కుమార్	దామకొండ నాగేశ్వర రావు	ఆర్ అండ్ బి రోడ్	గుబ్బల ఏసురాజా	
98	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-132	94	కొల్లి నరసింహారావు తండ్రి కన్నయ్య	పెంకుటిల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్‌లు-2 చర్చి	ఖాళీస్థలం	చర్చి	ఆర్ అండ్ బి రోడ్	దామకొండ నాగేశ్వర రావు	జామ-2, రావి-1, నేరేడు-1, వేప-1
99	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-36	95	కొల్లి నాగాయమ్మ భర్త కన్నయ్య	సిమెంటు రేకుల కిరాణా షాప్	.	కొల్లి నరసింహా రావు	గుబ్బల రాజారావు	ఆర్ అండ్ బి రోడ్	చర్చి	
100	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-26/ఎ	96	గుబ్బల గిరిప్రసాద్ తండ్రి రాజారావు	ఆర్‌సీసీ బిల్డింగ్	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందువైపు) పెంకుతో బాత్‌రూమ్	కొల్లి నరసింహా రావు (చర్చి)	కొట్టం నాగిరెడ్డి	ఆర్ అండ్ బి రోడ్	కొట్టం వెంకటేశ్వర్లు	కొబ్బరి-1, నిమ్మ-1, మామిడి-1, జామ-1
101	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-29	97	గుబ్బల రాజారావు తండ్రి నారాయణ	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల షెడ్ (షాపు), బోర్‌వెల్ ప్రహరీగోడ	కొల్లి నరసింహా రావు	చర్చి	ఆర్ అండ్ బి రోడ్	గుబ్బల గిరిప్రసాద	నిమ్మ-1
102	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-83	98	కోటం నాగిరెడ్డి తండ్రి వీరయ్య	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందు వైపు) సిమెంటు రేకుల బాత్‌రూమ్, బోర్‌వెల్, సిమెంటు రేకుల షాపు (ముందు వైపు) ప్రహరీగోడ	గుబ్బల రాజారావు	దారి	ఆర్ అండ్ బి రోడ్	గుబ్బల శ్రీను	జామ-2
103	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-79	99	గుబ్బల శ్రీనివాసరావు తండ్రి హరినాథ్	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందు వైపు) సిమెంటు రేకుల బాత్‌రూమ్, సిమెంటు రేకుల వంట షెడ్, పశువుల పాక	కోటం వెంకటేష్	దారి	కోటం నాగిరెడ్డి	గుబ్బల ముత్యాల రావు	దానిమ్మ-1, మామిడి-1, జామ-1, సీతాఫలం-1
104	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-73	100	కోటం వెంకటేశ్వర్లు తండ్రి భద్రయ్య	సిమెంటు రేకుల ఇల్లు	-	కోటం లక్ష్మణ్	గుబ్బల శ్రీనివాస్	గుబ్బల రాజారావు	దారి	
105	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-72	101	కోటం లక్ష్మి భర్త భద్రయ్య	తాటాకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	దామకొండ నాగేశ్వర రావు	కోటం వెంకటేశ్వర్లు	గుబ్బల రాజారావు	దారి	
106	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-141/ఎ	102	దామకొండ నాగేశ్వరరావు తండ్రి రాజారావు	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందు వైపు) సిమెంటు రేకుల బాత్‌రూమ్	..	-	..	-	మామిడి-1, బొప్పాయి-1
107	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-71	103	దామకొండ లక్ష్మి భర్త కృష్ణ	సిమెంటు రేకుల ఇల్లు	-	ముత్యాల లక్ష్మణరావు	దారి	కొల్లి నరసింహా రావు	గుబ్బల కాశయ్య	
108	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-22/ఎ	104	గుబ్బల కాశయ్య తండ్రి ముసలయ్య	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందువైపు) సిమెంటు రేకుల బాత్‌రూమ్	గుబ్బల రాము	దారి	దామకొండ నాగేశ్వరరావు	దారి	మామిడి-1
109	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-87	105	గుబ్బల రాము తండ్రి కాశయ్య	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	ముత్యాల లక్ష్మణరావు	గుబ్బల కాశయ్య	దామకొండ నాగేశ్వర రావు	దారి	
110	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-984	106	ముత్యాల రాజ్‌కుమార్ తండ్రి కృష్ణ	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందువైపు) సిమెంటు రేకుల ఓపెన్ షెడ్	గుబ్బల ఏసురాజా	దారి	దారి	కుంజా ముత్తయ్య	జామ-1
111	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-72/1	107	కుంజా ముత్తయ్య తండ్రి రాజా	తాటాకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	బుదగట్ల హరిబాబు	దారి	ముత్యాల రాజ్ కుమార్	ముత్యాల రమేష్	జామ-2, తాటి-10
112	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-81	108	పాయం పాయమ్మ భర్త భద్రయ్య	తాటాకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	దారి	కట్టం లక్ష్మయ్య	కొల్లి సతీష్	దారి	తాటి-1
113	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-12/1	109	కారం లక్ష్మయ్య తండ్రి పుల్లయ్య	తాటాకుల ఇల్లు (గోడలు లేవు)	సిమెంటు రేకుల బాత్‌రూమ్	పాయం పాయమ్మ	బొడ్డు పోశి	కొల్లి సతీష్	దారి	
114	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-58	110	సోడె ముత్తయ్య తండ్రి రామిరెడ్డి	తాటాకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	కుంజా ముత్తయ్య	మిడియం ముత్తయ్య	దారి	పాయం వెంకటయ్య	తాటి-4
115	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)		111	మిడియం ముత్తయ్య తండ్రి వీరయ్య	తాటాకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	సోడె ముత్తయ్య	సోడె రామకృష్ణ	కారం లక్ష్మయ్య	-	తాటి-5
116	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)		112	సోడె రామకృష్ణ తండ్రి ముత్తయ్య	తాటాకుల ఇల్లు	-	మిడియం ముత్తయ్య	పాయం పాపమ్మ	మిడియం వెంకమ్మ	ఖాళీస్థలం	తాటి-4
117	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-60	113	మిడియం వెంకమ్మ భర్త దూలయ్య (లేటు)	తాటాకుల ఇల్లు	-	మిడియం ముత్తయ్య	పాయం శంకరయ్య	దారి	సోడె రామకృష్ణ	
118	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-57	114	పాయం పాపమ్మ భర్త శంకరయ్య (లేటు)	తాటాకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	మిడియం వెంకమ్మ	పాయం సత్యనారాయణ	దారి	ఖాళీస్థలం	జామ-1, నిమ్మ-1, తాటి-2
119	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-22/1	115	బొడ్డు పోశయ్య తండ్రి చంద్రయ్య	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందువైపు) సిమెంటు రేకుల బాత్‌రూమ్	కట్టం లక్ష్మయ్య	దారి	గుబ్బల హరినాథ్	దారి	జామ-1, నిమ్మ-1, సీతాఫలం-1
120	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-88	116	గుబ్బల తిరుపతమ్మ భర్త కృష్ణ	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్‌లు-2 ప్రహరీగోడ సిమెంటు రేకుల ఓపెన్ షెడ్	ముత్యాల రాజ్ కుమార్	గుబ్బల ముత్యాల రావు	దారి	కట్టం లక్ష్మి	జామ-2
121	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-75	117	గుబ్బల ముత్యాలరావు తండ్రి హరినాథ్	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందువైపు) సిమెంటు రేకుల బాత్‌రూమ్	గుబ్బల తిరుపతమ్మ	గుబ్బల హరినాథ్	దారి	బొడ్డు పోశయ్య	జామ-2, గానుగ-1
122	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-74	118	గుబ్బల హరినాథ్ తండ్రి అప్పన్న గుబ్బల జయలక్ష్మి భర్త హరినాథ్	ఆర్‌సీసీ బిల్డింగ్	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందు వైపు) సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (వెనుక వైపు) సిమెంటు రేకుల వంట షెడ్, ప్రహరీ (నాలుగు వైపుల)	గుబ్బల ముత్యాల రావు	కుంజా రామారావు	దారి	బొడ్డు పోశయ్య	
123	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-89	119	మండవ వెంకటేశ్వర్లు తండ్రి ఆదినారాయణ	పెంకుటిల్లు	సిమెంటు రేకుల ఓపెన్ వంట షెడ్ (ముందువైపు) సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల షాపుసిమెంటు రేకుల ఓపెన్ షెడ్	దారి	గుడి	ఆర్ అండ్ బి రోడ్	కోటం జయరాజా	
124	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-110	120	కొల్లి పవన్‌కుమార్ తండ్రి వెంకటేశ్వర్లు	తాటాకుల ఇల్లు	-	మండవ వెంకటేశ్వర్లు	గుడి	ఆర్ అండ్ బి రోడ్	కోటం వీరయ్య	
125	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)		121	కొల్లి కుమారి భర్త వెంకటేశ్వర్లు	తాటాకుల టిఫిన్ షాప్	-	కొల్లి పవన్ కుమార్	గుడి	గుడి	ఖాళీస్థలం	
126	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-81	122	కోటం జయరాజా తండ్రి వీరయ్య	సిమెంటు రేకుల ఇల్లు	కోళ్లఫారం	దారి	కోటం వీరయ్య	కొల్లి పవన్ కుమార్	గుబ్బల రామరాజా	మామిడి-3, వేప-1
127	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-81	123	కోటం భద్రమ్మ తండ్రి వీరయ్య	తాటాకుల ఇల్లు	-	దారి	కోటం వీరయ్య	కొల్లి పవన్ కుమార్	గుబ్బల రామరాజా	
128	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-90	124	కోటం వీరయ్య తండ్రి లక్ష్మయ్య	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందువైపు) సిమెంటు రేకుల బాత్‌రూమ్ కోళ్లఫారం బయోటాయిలెట్	కోటం భద్రమ్మ	ఖాళీస్థలం	ఖాళీస్థలం	గుబ్బల రామరాజా	జామ-1, మునగ-1
129	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-53	125	కుంజా రామారావు తండ్రి ముత్తయ్య	సిమెంటు రేకుల ఇల్లు	తాటాకుల కిరాణా షాపు సిమెంటు రేకుల బాత్‌రూమ్	దారి	గుబ్బల పాండు రాజా	గుబ్బల రామరాజా	కుంజా విష్ణు	జామ-2, నిమ్మ-2, మామిడి-4, సీతాఫలం-2
130	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-80/1	126	పాయం సత్యనారాయణ తండ్రి వెంకయ్య	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	పాయం పాపమ్మ	దారి	కుంజా విష్ణు	కడవు వెంకన్న	నేరేడు-2, జామ-3, నిమ్మ-1, వేప-1
131	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-93/1	127	పాయం పోచమ్మ భర్త వెంకయ్య (లేటు)	తాటాకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	పాయం శంకరమ్మ	పాయం సత్యనారాయణ	కుంజా విష్ణు	కడవు వెంకన్న	
132	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-59	128	కుంజా విష్ణు తండ్రి అప్పయ్య	తాటాకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	ఖాళీస్థలం	కొర్రి సత్యనారాయణ	దారి	పాయం సత్యనారాయణ	జామ-1
133	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-128/ఎ	129	కొర్రి సత్యనారాయణ తండ్రి వెంకయ్య	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల ఓపెన్ షెడ్	కుంజా విష్ణు	కుంజా బాబు	గుబ్బల పాండురంగ	దారి	జామ-1
134	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-45	130	గుబ్బల పాండురంగ తండ్రి నారాయణ	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందువైపు) సిమెంటు రేకుల బాత్‌రూమ్	దారి	మండవ సూరిబాబు	దారి	దారి	నేరేడు-1, నిమ్మ-1, జామ-2, సీతాఫలం-5, మామిడి-1, దానిమ్మ-1, మునగ-1
135	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-78	131	గుబ్బల రామరాజా తండ్రి నారాయణ	పెంకుటిల్లు	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందువైపు) సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల వంటషెడ్ (వెనుక వైపు) బోర్‌వెల్, ప్రహరీ (నాలుగు వైపుల)	ఖాళీస్థలం	దారి	ఖాళీస్థలం	కుంజా రామారావు	కొబ్బరి-1, జామ-3, సీతాఫలం-3, నిమ్మ-3
136	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-56/2/ఎ	132	బొర్రా మోహన్ వర్మప్రియ భర్త రాజేంద్రప్రసాద్	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	కోటం వీరయ్య	గుబ్బల సుబ్బారావు	ఖాళీస్థలం	దారి	
137	14/1	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)		133	శ్రీ మహాలక్ష్మి గుడి	ఆర్‌సీసీ బిల్డింగ్	-	కొల్లి కుమారి	ఖాళీస్థలం	ఆర్ అండ్ బి రోడ్	బొర్రా మోహన్ వర్మప్రియ	
138	14/2	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-78	134	కడవు వెంకన్న తండ్రి వెంకట ముత్యం	తాటాకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	ఖాళీస్థలం	దారి	పాయం సత్యనారాయణ	గుబ్బల రాంబాబు	జామ-1
139	14/2	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-422	135	గుబ్బల రాంబాబు తండ్రి కృష్ణమూర్తి	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందువైపు) సిమెంటు రేకుల బాత్‌రూమ్	ఖాళీస్థలం	దారి	కడవు వెంకన్న	ఖాళీస్థలం	నేరేడు-1, జామ-1, మామిడి-1, సీతాఫలం-1
140	14/2	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-81	136	గుబ్బల రాజేశ్వరి భర్త వెంకటేష్	సిమెంటు రేకుల ఇల్లు	-	ఖాళీస్థలం	బొడ్డు వెంకటేష్	ఖాళీస్థలం	దారి	జామ-1
141	14/2	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-47	137	గుబ్బల ముత్యాలు భర్త సత్యనారాయణ	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందువైపు) సిమెంటు రేకుల బాత్‌రూమ్	ముత్యాల సత్యనారాయణ	ఖాళీస్థలం	ఖాళీస్థలం	దారి	తాటి-1, బొప్పాయి-1, గానుగ-1, వేప-1
142	14/2	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-203/1	138	ముత్యాల సత్యనారాయణ తండ్రి కన్నరాజా	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్ (నిర్మాణంలో ఉన్నది)	దారి	గుబ్బల ముత్యాలు	ఖాళీస్థలం	ఖాళీస్థలం	జామ-1
143	14/2	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-351	139	కొల్లి అంజన్‌రావు తండ్రి సుందర రాములు	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్ (నిర్మాణంలో ఉన్నది) సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందు వైపు) పశువుల పాక	దారి	ముత్యాల సత్యనారాయణ	ఖాళీస్థలం	దారి	జామ-1
144	14/2	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-85	140	కోసూరి రమాదేవి భర్త అయ్యప్ప	తాటాకుల ఇల్లు	-	ఖాళీస్థలం	దారి	ఖాళీస్థలం	దారి	రేగు-1, జామ-1
145	14/2	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)		141	పాయం భద్రాచారి తండ్రి శంకరయ్య	సిమెంటు రేకుల ఇల్లు	..	దారి	ఖాళీ స్థలం	సోడె ముత్తయ్య	కొల్లి అంజన రావు	...
146	14/2	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-203/1	142	ముత్యాల రమేష్ తండ్రి కన్నరాజా	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీ	గుబ్బల లక్ష్మణ రావు	దారి	కుంజా ముత్తయ్య	కోసూరి రమాదేవి	జామ-1
147	14/2	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)		143	గుబ్బల పాండురాజు తండ్రి వెంకన్న	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్	ఖాళీ స్థలం	కోసూరి రమాదేవి	గుబ్బల లక్ష్మణరావు	ఖాళీ స్థలం	బొప్పాయి-2
148	14/2	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-424	144	గుబ్బల లక్ష్మణరావు తండ్రి కృష్ణమూర్తి	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల ఓపెన్ షెడ్	ఖాళీ స్థలం	ముత్యాల రమేష్	బుదగట్ల హరిబాబు	గుబ్బల పాండురాజు	...
149	14/3	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-79/2	145	గుబ్బల నాగేశ్వరరావు తండ్రి రాజు	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్ (ముందువైపు) సిమెంటు రేకుల బాత్‌రూమ్, ప్రహరీ	గుబ్బల అప్పారావు	బంగారు వెంకన్న	దారి	ఖాళీ స్థలం	దానిమ్మ-1, సీతాఫలం-3, జామ-2, పనస-1, గానుగ-1
150	14/2	పట్టా భూమి (ప్రభుత్వ మెరక)	1-321	146	గుబ్బల అప్పన్నబాబు తండ్రి వెంకన్న	సిమెంటు రేకుల ఇల్లు	సిమెంటు రేకుల ఓపెన్ షెడ్	ఖాళీ స్థలం	గుబ్బల నాగేశ్వర రావు	దారి	ఖాళీస్థలం	...

(మిగతా IXవ పేజీలో...)

సాక్షి తూర్పుగోదావరి

శుక్రవారం । 22 । డిసెంబర్ । 2023



108 బంగారు పుష్పాల సమర్పణ


ఆత్రేయపురం: వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి వేగుళ్ల వీర వెంకట సత్యనారాయణ చౌదరి దంపతులు 80 గ్రాముల బరువైన 108 బంగారు పుష్పాలు సమర్పించారు.



రూ.3 లక్షల విరాళం

తొండంగి: సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి సలాది సత్యనారాయణమూర్తి (పిఠాపురం) గురువారం రూ.3 లక్షల విరాళం అందజేశారు.

డెల్టా కాలువలకు నీరు విడుదల



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి గురువారం డెల్టా కాలువలకు 11 వేల క్యూసెక్కుల గోదావరి నీటిని విడుదల చేశారు. ఇందులో తూర్పు డెల్టాకు 3,400, మధ్య డెల్టాకు 1,600, పశ్చిమ డెల్టాకు 6 వేల క్యూసెక్కులు వదిలారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 10.90 అడుగులుగా ఉంది.



న్యూస్‌రీల్

నిడదవోలులో నేడు జాబ్ మేళా

రాజమహేంద్రవరం రూరల్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన నిడదవోలు ఎస్వీఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. డీఆర్‌డీఏ, వైఎస్సార్ క్రాంతి పథం ప్రాజెక్టు డైరెక్టర్ పి.వీణాదేవి గురువారం ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. శ్రీరామ్ ఫైనాన్స్, మెడ్‌ప్లస్, అపోలో ఫార్మసీ, యాక్సిస్ బ్యాంక్, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, పేటీఎం, ఫ్లిప్‌కార్ట్, నవత ట్రాన్స్‌పోర్ట్ తదితర కంపెనీల్లో వివిధ ఉద్యోగాల భర్తీకి ఈ మేళా నిర్వహిస్తున్నామని వివరించారు. ఎంకాం, ఎంబీఏ, డిగ్రీ, ఫార్మసీ, ఇంటర్, టెన్త్ పూర్తి చేసిన 19 నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు వారు ఈ పోస్టులకు అర్హులన్నారు. ఆసక్తి, అర్హతలు ఉన్న వారు ముందుగా skilluniverse.apssdc.in వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలతో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. రెజ్యూమ్‌తో పాటు ఆధార్, ఇతర సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో ఉదయం 9 గంటలకు నిడదవోలు ఎస్వీఆర్ డిగ్రీ కళాశాలకు హాజరు కావాలని సూచించారు. వివరాలకు 96760 52454, 73967 40041 నంబర్లలో సంప్రదించాలని వీణాదేవి తెలిపారు.

రేపు అరటి సంవత్సరం ముగింపు సమావేశం



డాక్టర్ రామానందం

కొవ్వూరు: పట్టణంలోని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన స్థానంలో శనివారం అరటి సంవత్సరం ముగింపు కార్యక్రమం నిర్వహించనున్నామని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.రామానందం తెలిపారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, హోం మంత్రి తానేటి వనిత, జిల్లా ఇన్‌చార్జి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ టి.జానకిరామ్, ఎంపీ మార్గాని భరత్‌రామ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు, రైతులు పాల్గొంటారని వివరించారు. ఉద్యాన పరిశోధన స్థానంలో ప్రగతిని, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన వర్సిటీ 'ఇయర్ ఆఫ్ ది బనానా' కార్యక్రమంలో చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తామన్నారు. అరటి రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని డాక్టర్ రామానందం కోరారు.



కొవ్వూరులోని క్యాంపు కార్యాలయంలో భారీ కేక్ కట్ చేస్తున్న హోం మంత్రి తానేటి వనిత



రాజమహేంద్రవరంలో 51 కేజీల కేక్ కట్ చేస్తున్న ఎంపీ మార్గాని భరత్‌రామ్, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు తదితరులు

జగన్ సర్.. వన్స్‌మోర్

- ఘనంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు
- జిల్లావ్యాప్తంగా కేకులు కట్ చేసి సంబరాలు
- విస్తృతంగా సేవా కార్యక్రమాలు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నేతలు

సాక్షి, రాజమహేంద్రవరం: జనహృదయ నేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం జిల్లా వ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు నాంది పలికారు. దుప్పట్లు, దుస్తులు అందజేసి వృద్ధులకు అండగా నిలిచారు. కేకులు కట్ చేసి అందరికీ పంచారు. కార్యక్రమాల్లో మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నాలుగున్నరేళ్లుగా సీఎం జగన్.. ప్రజలకు అందించిన సంక్షేమాన్ని, చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకున్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతున్న తీరును వివరించారు. 'జై జగన్.. 2024.. జగన్ వన్స్‌మోర్' అంటూ నినదించారు. రాష్ట్ర అభివృద్ధి, పిల్లల భవిష్యత్తుకు చేస్తున్న కృషిని కొనియాడారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు.

- కొవ్వూరులోని తన క్యాంప్ కార్యాలయంలో హోం మంత్రి తానేటి వనిత, నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పలువురికి దంత, కంటి సమస్యలపై వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.
- రాజమహేంద్రవరం నగరంలో ఎంపీ మార్గాని భరత్‌రామ్ ఆధ్వర్యాన పేపర్ మిల్లు వద్ద డివైడర్‌లో 'యువత – హరిత' (గో గ్రీన్ చాలెంజ్) కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, యువత, నగర వాసులు పాల్గొన్నారు. అనంతరం కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. ముఖ్య అతిథులుగా సినీ నటి రతిక రోజ్, బిగ్ బాస్ ఫేమ్ శుభశ్రీ రాయగురు పాల్గొన్నారు.
- వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం రూరల్ కార్యాలయంలో కో ఆర్డినేటర్, చందన నాగేశ్వర్ ఆధ్వర్యాన 1,600 మంది పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. రైతులకు, వ్యవసాయ రంగ అభివృద్ధికి సీఎం జగన్ చేస్తున్న కృషిని గుర్తు చేస్తూ వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు ఆధ్వర్యాన కడియంలో వినూత్నంగా వరి నాట్లతో పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. వరి మొక్కలతో జగన్ చిత్రాన్ని రూపొందించారు. అనంతరం రైతులతో కలిసి భారీ కేక్ కట్ చేశారు. జగన్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యేలా దీవించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
- గోపాలపురం నియోజకవర్గ వ్యాప్తంగా సీఎం పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. నల్లజర్లలో వృద్ధులకు ఎమ్మెల్యే తలారి వెంకట్రావు దుప్పట్లు పంపిణీ చేశారు. గోపాలపురంలో కేక్ కట్ చేసి, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులకు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా 2,644 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు.
- నిడదవోలులోని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు క్యాంపు కార్యాలయంలో ఆయన ఆధ్వర్యాన మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు.
- అనపర్తిలో ఏజీపీ అడ్వొకేట్ వెలగల లక్ష్మీనారాయణరెడ్డి 50 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. గొల్లల మామిడాడలో వైఎస్సార్



సీపీ నేత చింతా దొరబాబు ఆధ్వర్యాన రక్తదాన శిబిరం జరిగింది. 50 మంది యువకులు రక్తదానం చేశారు. అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యాన రామవరంలో సుమారు 250 మొక్కలు నాటారు.

చదువుకు తగిన ఉద్యోగం ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా
- నన్నయ వర్సిటీలో మెగా జాబ్‌మేళా

రాజానగరం: రాష్ట్రంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడమే కాదు.. అందుకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న మనసున్న మారాజు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాజానగరం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. ముఖ్యమంత్రి పుట్టిన రోజును పురస్కరించుకుని ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రాంగణంలో జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్ సహకారంతో పార్టీ యువజన విభాగం ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ ఆధ్వర్యాన మెగా జాబ్ మేళా నిర్వహించారు. దీనిని సందర్శించిన ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ, పిల్లలను ఉన్నత చదువులు



జాబ్ లెటర్లు అందుకున్న వారితో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, 'నన్నయ' వీసీ ఆచార్య పద్మరాజు

చదివించి, మంచి ఉద్యోగం పొందాలని ఆకాంక్షించే తల్లిదండ్రుల కోరికను నెరవేర్చేందుకు సీఎం జగన్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని అన్నారు. గడచిన నాలుగున్నరేళ్లలో రాష్ట్రంలో సుమారు ఆరున్నర లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని చెప్పారు. కుల, మత, రాజకీయ వివక్షకు తావు లేకుండా, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, రాష్ట్రంలో సువర్ణ పరిపాలనను అందిస్తున్న సీఎం జగన్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో రాష్ట్ర ప్రగతిలో చిరస్థాయిగా నిలిచిపోవాలని, మరోసారి ముఖ్యమంత్రి కావాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షిస్తున్నారని అన్నారు. సీఎం ఆశయాలకు అనుగుణంగానే ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నామని చెప్పారు. విప్రో, టెక్ మహీంద్ర, ట్రెడ్జ్ ఐటీ, ఎన్‌లైట్ టెక్నాలజీస్, అపోలో ఫార్మసీ, హెటిరో, కిమ్స్ ఆస్పత్రి, వరుణ్ మోటార్స్ వంటి 30 కంపెనీల వరకు ఈ మేళాలో పాల్గొన్నాయని జక్కంపూడి గణేష్ తెలిపారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, ఫార్మసీ విద్యార్హతలున్న అభ్యర్థులు భారీ ఎత్తున హాజరయ్యారని, ఆయా కంపెనీల అవసరాలను బట్టి ఎంపికలు జరుగుతాయని వివరించారు. మేళాకు హాజరైన నిరుద్యోగులకు, వారి వెంట వచ్చిన వారికి క్యాంపస్‌లోనే భోజన సదుపాయం కల్పించామని ఎమ్మెల్యే రాజా చెప్పారు. కాగా, ఈ మేళాకు 3643 మంది అభ్యర్థులు హాజరు కాగా, 831 మందికి నిరుద్యోగులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వారికి ఎమ్మెల్యే రాజా తదితరులు సాయంత్రం ఎంపిక పత్రాలు ఇవ్వడంతో పాటు సీఎం జగన్ పుట్టిన రోజు కేక్‌ను కట్ చేసి, సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య కె.పద్మరాజు తదితరులు పాల్గొన్నారు.

నన్నయ వర్సిటీ హాకీ జట్టు ఎంపిక

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): ఆదికవి నన్నయ యూనివర్సిటీ హాకీ జట్టు ఎంపికను జిల్లా క్రీడా మైదానంలో గురువారం నిర్వహించారు. ఈ ఎంపికలను జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్‌కుమార్ ప్రారంభించారు. నన్నయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలల నుంచి క్రీడాకారులు ఈ ఎంపికలకు హాజరయ్యారు. వర్సిటీ పరిశీలకుడిగా డీఆర్‌కే రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివన్నారాయణ రెడ్డి, కమిటీ సభ్యులుగా హాకీ కోచ్ రవి రాజు, నాగేంద్ర వ్యవహరించారు. ఈ సందర్భంగా వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి, యూనివర్సిటీ పీడీ డాక్టర్ రామ్‌గోపాల్ మాట్లాడుతూ యూనివర్సిటీ జట్టుకు 18 మందిని ఎంపిక చేశామని తెలిపారు. వీరు ఈ నెల 24 నుంచి 30 వరకూ తిరుచిరాపల్లిలోని చెన్నై భారతీదాసన్



సౌత్ జోన్ హాకీ పోటీలకు ఎంపికైన నన్నయ వర్సిటీ జట్టు

యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ అంతర్ వర్సిటీ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలు అధిరోహించాలి

- కలెక్టర్ మాధవీలత
- రూ.48.67 కోట్లతో 15,210 మంది విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ధవళేశ్వరం: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. ధవళేశ్వరం జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఉచిత ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు, వారికి బోధిస్తున్న ఉపాధ్యాయులకు రూ.48.67 కోట్ల విలువైన 15,210 ట్యాబ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత ఏడాది కూడా రూ.56.80 కోట్లతో 17,736 ట్యాబ్‌లు అందించామన్నారు. పాఠ్యాంశాలను దృశ్యమానంగా స్వీయ విశ్లేషణతో అర్థం చేసుకునేందుకు ట్యాబ్‌లు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కీలక మార్పులు తీసుకువచ్చి, డిజిటల్ బోధనకు అంకురార్పణ చేశారని చెప్పారు. నేటి పోటీ ప్రపంచంలో మరింత రాణించే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు



ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో కలెక్టర్ మాధవీలత, డీఈఓ అబ్రహం తదితరులు

ప్రభుత్వం ట్యాబ్‌లు అందజేసి, నాణ్యమైన బోధనా విధానాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అందిస్తోందని వివరించారు. నాడు – నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చారన్నారు. జగనన్న గోరుముద్ద పథకం ద్వారా బాలబాలికలకు పౌష్టికాహారం, రక్తహీనతకు గురికాకుండా చిక్కీల వంటివి అందిస్తున్నారని గుర్తు చేశారు. జగనన్న అమ్మ ఒడి పథకం ద్వారా పిల్లలను పాఠశాలలకు పంపేందుకు తల్లుల ఖాతాల్లో ఏటా రూ.15 వేలు జమ చేస్తూ, ఆ కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనిస్తున్నారని అన్నారు. జగనన్న విద్యా కానుక కింద స్కూల్ డ్రెస్, పాఠ్య, నోట్ పుస్తకాలు, షూస్, స్కూల్ బ్యాగ్ వంటివి ఉచితంగా అందిస్తూ, విద్యార్థులు ఎటువంటి ఆటంకం లేకుండా చదువుకునేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని కలెక్టర్ మాధవీలత వివరించారు. ఏదీ కష్టపడకుండా సాధించలేమని, తాను కలెక్టర్ కావడానికి పట్టుదల, నిరంతర కృషితోనే సాధ్యమైందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) ఎస్.అబ్రహం, డీవైఈఓ సంయుక్త నారాయణ, రాజమహేంద్రవరం రూరల్ ఎంఈఓ–1, 2లు ఏఆర్‌కేడీ తులసీదాస్, బీకే చందూకుమార్, ప్రధానోపాధ్యాయుడు యు.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌తో ఎంతో మేలు



ట్యాబ్ ద్వారా ఎంతో ఉపయోగం కలుగుతోంది. పాఠాలను డిజిటల్ రూపంలో చూడగలుగుతున్నాం. అర్థం కాని అంశాలను తెలుసుకునేందుకు ట్యాబ్‌లు చాలా ఉపయుక్తంగా ఉన్నాయి. వీటిని అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.

– దిండి దీపిక, బాలికోన్నత పాఠశాల విద్యార్థిని, ధవళేశ్వరం

స్కిల్స్ పెంచుకోగలుగుతున్నాం



ట్యాబ్‌ల ద్వారా స్కిల్స్ పెంచుకోగలుగుతున్నాం. బైజూస్ కంటెంట్ ఉచితంగా అందుకోగలుగుతున్నాం. వీటి ద్వారా పాఠ్యాంశాలపై పట్టు వస్తోంది. పాఠ్యాంశాలకు అవసరమైన కంటెంట్ పూర్తిగా అందుబాటులో ఉంది.

– సుందరపల్లి మోక్షశ్రీ, బాలికోన్నత పాఠశాల విద్యార్థిని, ధవళేశ్వరం

క్లుప్తంగా

విద్యుదాఘాతంతో ఏడు ఇళ్లు దగ్ధం


ఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నల్లజర్ల: నల్లజర్లలో ఎస్ఆర్కే కళాశాల వెనుక ఉన్న కాలనీలో గురువారం రాత్రి 9 గంటల సమయంలో షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. నక్కా పండు అనే వ్యక్తి ఇంట్లో ఎగసిపడిన మంటలు, పక్కనున్న ఏడు తాటాకిళ్లకు వ్యాపించడంతో 11 కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. సమాచారం అందుకున్న ప్రాకాశరావుపాలెంలో ఉన్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, ఇతర నాయకులు సంఘటన స్థలానికి చేరుకుని, సహాయక చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న కొవ్వూరు డీఎస్పీ వర్మ నల్లజర్లకు వచ్చి, సిబ్బందిని అప్రమత్తం చేశారు. సంఘటన స్థలానికి చేరకున్న మూడు అగ్నిమాపక శకటాలు మంటలను అదుపుచేశాయి. బాధితులు ఇటీవల వరదలకు ఇళ్లు కోల్పోయి, ప్రభుత్వం నుంచి సహాయం పొందిన వారే. మరలా ఈ సంఘటనతో వారు తీవ్రంగా నష్టపోయారు. ఇళ్లు కోల్పోయిన వారిలో నక్కా నాగమంగరాజు, జీవమణి, నక్కా పెదమంగరాజు, దుర్గమ్మ, లక్ష్మీ, చినవెంకన్న, శ్రీను, మహాలక్ష్మి ఉన్నారు. ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. తహసీల్దార్ కిశోర్‌కుమార్ స్థానిక ఎస్ఆర్కే కళాశాలలో బాధితులకు పునరావాసం కల్పించారు.

సృజనకు దోహదం వైజ్ఞానిక ప్రదర్శనలు


రాష్ట్ర స్థాయి విద్యా-వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థులతో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం


ప్రదర్శనలో ప్రాజెక్టులను తిలకిస్తున్న కలెక్టర్ మాధవీలత

- కలెక్టర్ డాక్టర్ మాధవీలత
- ముగిసిన జిల్లాస్థాయి ప్రదర్శనలు
- రాష్ట్ర స్థాయి పోటీలకు తొమ్మిది ప్రాజెక్టులు ఎంపిక

రాజమహేంద్రవరం రూరల్: విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించడానికి వారి ఆలోచనలు సమాజ హితానికి తోడ్పడేందుకు విద్యా-వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో దోహద పడతాయని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. గురువారం స్థానిక శ్రీ సత్యసాయి గురుకులంలో రెండో రోజు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి విద్యా-వైజ్ఞానిక ప్రదర్శనను ఆమె అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను వెలికి తీసి వారి ప్రతిభకు పదును పెట్టేందుకు ఈ ప్రదర్శన విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాల్లోని పాఠశాలల సైన్స్, గణిత ఉపాధ్యాయులు విద్యార్థులను చైతన్యం చేసి నూతన ప్రాజెక్టులను రూపొందించే విధంగా ప్రోత్సహించడం మంచి కార్యక్రమంగా పేర్కొన్నారు. జిల్లాలో 19 మండలాల నుంచి జిల్లా స్థాయికి ఎంపికైన 57 ప్రాజెక్టులు, అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల నుంచి 20 ప్రాజెక్టులు ఈ ప్రదర్శనకు ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. జిల్లాలో 500 పైగా ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులను అభినందిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను అభినందించారు.

ముగిసిన ప్రదర్శన

రెండు రోజులుగా శ్రీ సత్య సాయి గురుకులంలో జరుగుతున్న జిల్లా స్థాయి విద్యా-వైజ్ఞానిక ప్రదర్శన గురువారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి పెంచేందుకు, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను ప్రోత్సహించేందుకు ఈ ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు మారుతున్న బోధనా పద్ధతులు, విధానాలకు అనుగుణంగా విద్యార్థులను తయారుచేయాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న ఆసక్తిని గమనించి వారిని ఆ దిశగా పోటీలకు సిద్ధపరచాలన్నారు. చక్కని వేదిక ఇచ్చిన శ్రీ సత్యసాయి గురుకులం యాజమాన్యానికి విద్యా శాఖ తరఫున ధన్యవాదాలు తెలియచేశారు. శ్రీ సత్య సాయి గురుకులం విద్యార్థులు ప్రదర్శించిన 'అమ్మ' లఘు నాటిక ఆహూతులను అలరించింది. దర్శకురాలు శ్రీదేవిని డిఈఓ ప్రత్యేకంగా అభినందించారు. నిర్వహణకు ఏర్పాటు చేసిన కమిటీలు అన్నీ సమర్థవంతంగా తమ విధులు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యా శాఖాధికారి ఈవీబీఎన్ నారాయణ, రూరల్ ఎంఈవో ఎ.దుర్గా తులసీదాస్, అర్బన్ రేంజ్ డీఐ బి.దిలీప్ కుమార్, శ్రీ సత్యసాయి గురుకులం కరెస్పాండెంట్ శ్యాం సుందర్, ప్రిన్సిపాల్ గురయ్య, కమిటీ సభ్యులు కోలా సత్యనారాయణ, రమణ రావు, మంగిన రామారావు, రామానుజం, హరికృష్ణ, జాన్సన్, కె.రాజు, వ్యాయామోపాధ్యాయులు ప్రసాద్, దొర తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి తొమ్మిది ప్రాజెక్టులు

విద్యా-వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న 57 ప్రాజెక్టుల నుంచి రాష్ట్ర స్థాయికి వ్యక్తిగతంగా ముగ్గురు, గ్రూపులో ముగ్గురు, ఉపాధ్యాయ ప్రాజెక్టులు మూడు మొత్తం 9 ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. వీరు ఈ నెల 28న కడపలో జరిగే రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారన్నారు.

వ్యక్తిగత విభాగంలో విజేతలు..

కేఎల్ఎస్ చైతన్య (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పందలపాక), ఎమ్.వికాస్ (జెడ్పీ ఉన్నత పాఠశాల, నరేంద్రపురం), ఎస్.అనూష (డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఏపీ గురుకులం, గోపాలపురం).

గ్రూప్ ప్రాజెక్టులో..

రాజమహేంద్రవరంలోని నగరపాలక సంస్థ లాలా చెరువు ఉన్నత పాఠశాల విద్యార్థులు పి.హరిప్రసాద్, ఎస్.ఆనంద్ కుమార్ తయారు చేసిన బ్లైండ్ సెన్సార్ గ్లాసెస్ అనే ప్రాజెక్టు.

రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు టీపీఎస్ ప్రసన్న, ఈ.భాను మల్లీశ్వరి తయారుచేసిన బయోమెట్రిక్ ఓటింగ్ మెషీన్ ప్రాజెక్టు.

రఘుదేవపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.ఆదిత్య వర్మ, ఎస్.దుర్గాప్రసాద్ తయారు చేసిన ప్రమాద నివారణ కార్ ప్రాజెక్టు.

ఉపాధ్యాయ విభాగంలో..

ఉండ్రాజవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు తయారు చేసిన 'స్పీచ్ రికగ్నిషన్ టూల్' ప్రాజెక్టు.

మద్దూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు కేఎస్ఆర్ ఆంజనేయులు ప్రదర్శించిన ఎకో ఫ్రెండ్లీ ప్రాజెక్ట్.

కడియపులంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు టి.రాముడు తయారు చేసిన 'ఉమెన్ ట్రాఫికింగ్' ప్రాజెక్టు.

ప్రజాస్వామ్య పాలనా దక్షుడు దశరథుడు



సామవేదం షణ్ముఖశర్మ

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): నాటి రాచరిక వ్యవస్థలో ప్రజాస్వామ్య లక్షణాలు ఉన్న పాలకుడు దశరథుడు అని సమన్వయ సరస్వతి సామవేదం షణ్ముఖ శర్మ అన్నారు. గురువారం హిందూ సమాజంలో నవమ దివస ప్రవచన సభలో ఆయన మాట్లాడుతూ నిండు కొలువులో దశరథుని పలుకులు ఆయన సంస్కారాన్ని తెలియచేస్తాయన్నారు. నా పూర్వులు నడచిన బాటలోనే నా శక్తి కొలది ప్రజా క్షేమం కోసం పాలిస్తున్నాను. వయో భారం వల్ల రామునికి యువరాజ పట్టాభిషేకం చేయాలనుకుంటున్నాను. మీ అభిప్రాయం తెలియాలని ఆయన సదస్యులను కోరాడు. ప్రజలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేయడంతో దశరథుడు సంశయంగా నా పాలనలో లోపాలు ఉండబట్టే రాముని పాలనను కోరుకుంటున్నారా అని ప్రశ్నించాడు.

ఇదీ ఆయనలోని ప్రజాస్వామ్య లక్షణమని సామవేదం విశదీకరించారు. రాముడిని వాల్మీకి 'పూర్వభాషీ' అని అభివర్ణించేవారని, అంటే ఎదుటి వ్యక్తిని రాముడే ముందుగా పలకరించేవాడని ఈ సందర్భంగా సామవేదం వివరించారు. ఎంత పాండిత్యం ఉన్నా, ఎన్ని గ్రంథాలు చదివినా గురువు వద్ద నేర్చిన విద్యకే పరిపూర్ణత కలుగుతుందని, రామునిలో అనంత కల్యాణ గుణాలు ఉన్నాయని దశరథుని కి సదస్యులు చెప్పారని సామవేదం వివరించారు.

పేదలకు వరం జగనన్న పాలన

జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు



జెడ్పీ కార్యాలయంలో సీఎం జగన్ పుట్టిన రోజు కేక్‌ను కట్ చేసి పంచుతున్న చైర్మన్ వేణుగోపాలరావు

కాకినాడ సిటీ: ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించేందుకు సంక్షేమ పథకాలను పేదల చెంతకు చేర్చిన మహోన్నత వ్యక్తిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. గురువారం జెడ్పీ సమావేశపు మందిరంలో జెడ్పీ ఉద్యోగులతో కలిసి ఏర్పాటు చేసిన సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ఆవిష్కరించడంలో జగన్ కృషి అభినందనీయమన్నారు. గతంలో అర్హత ఉన్నా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ నాయకుల చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షిణ చేయాల్సిన దుస్థితి ఉండేదని, నాయకుల సిఫార్సులు ఉంటేనే లబ్ధిదారుల జాబితాలో పేరు ఉండేదన్నారు. జగన్ నాయకత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, అక్రమాలకు చరమగీతం పాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనను ప్రజల చెంతకు చేర్చిందన్నారు. దేశంలో అనేక రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న సంక్షేమ పథకాలను ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్ సీఎం అవుతారని ఆయన జోస్యం చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను వేణుగోపాలరావు జెడ్పీ ఉద్యోగులతో కలసి కట్ చేసి పంచారు. ఏపీ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్‌వీవీ రమేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కాండూరి శ్రీనివాసరావు, జెడ్పీ కార్యాలయపు పరిపాలనాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

24న రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ పోటీలు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 24న రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘ కార్యదర్శి కె.సుబ్రహ్మణ్యం గురువారం తెలిపారు. సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. 10 కిలోమీటర్ల పురుషులు, మహిళలు, 8 కిలో మీటర్ల అండర్-20 బాలురు, బాలికలు, అండర్-20 బాలికలకు 6 కిలోమీటర్లు, అండర్-18 బాలురకు 6 కిలోమీటర్లు, బాలికలకు 4 కిలోమీటర్ల, అండర్-16 బాలురు, బాలికలకు 2 కిలోమీటర్ల పరుగు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు శనివారంలోపు తమ ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రాలతో సంఘ కోశాధికారి వర్మకు రిపోర్టు చేయాలని కోరారు.

వాటిని జాతీయ రహదారులుగా మార్చండి

ప్రధాని మోదీకి ఎంపీ గీత విజ్ఞప్తి


ప్రధాన మంత్రి నరేంద్రమోదీని మర్యాదపూర్వకంగా కలసిన ఎంపీ వంగా గీత

కాకినాడ సిటీ: జిల్లాలోని ముఖ్యమైన మూడు రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చేందుకు ఆదేశాలు ఇవ్వాలని ఎంపీ వంగా గీత ప్రధాని నరేంద్రమోదీని కోరారు. గురువారం ఆమె ప్రధానిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమైన రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరినట్లు ఎంపీ గీత వివరించారు. కాకినాడ నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వయా రామచంద్రపురం మీదుగా, కాకినాడ నుంచి జొన్నాడ వయా రామచంద్రపురం మీదుగా, కాకినాడ నుంచి తూర్పుగోదావరి జిల్లా వయా సామర్లకోట కెనాల్ రోడ్డు ఈ మూడు రహదారులు అత్యంత ముఖ్యమైన పుణ్యక్షేత్రాలైన పంచారామ క్షేత్రం, అష్టాదశ శక్తి పీఠం, గయా క్షేత్రం, దత్త క్షేత్రాలను కలుపుతూ వర్తక, వాణిజ్యపరంగా మూడు జిల్లాలను కలుపుతున్న ప్రధాన రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చాలని కోరారు. గతంలో కేంద్ర రాష్ట్ర రహదారుల శాఖామాత్యులు నితిన్ గట్కారికి ప్రతిపాదనలు సమర్పించినట్టు ఆమె తెలిపారు. ఈ ప్రతిపాదనలపై మంత్రి స్పందించి కేంద్ర రాష్ట్ర రహదారుల శాఖ అధికారులకు ప్రతిపాదనలకు సంబంధించి నివేదిక తయారు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు ఎంపీ గీత వివరించారు. పార్లమెంటు సమావేశాల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలసి రాష్ట్ర రహదారులు మూడు జాతీయ రహదారులుగా మార్చే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరినట్లు ఎంపీ వంగా గీత వివరించారు.

కష్టపడ్డారు.. ఎస్సై పోస్టు కొట్టారు

- కాకినాడ జిల్లా నుంచి ఇద్దరు..
- కోనసీమ నుంచి ముగ్గురు


శ్రీధర్ బాబు


తిరుమాని లోకేశ్వరి


తల్లిదండ్రులతో కుంచే శ్రీలత


రామాడి కవిత


సూర్య ప్రకాష్‌కు స్వీట్లు తినిపిస్తున్న తల్లిదండ్రులు

పెద్దాపురం/ప్రత్తిపాడు రూరల్/కాట్రేనికోన/ఉప్పలగుప్తం : ఖాకీ డ్రెస్ అంటే ఓ గౌరవం. అది ధరిస్తే ఒక హుందాతనం. ఎంతో మంది యువత దీనిని సాధించడం. బుధవారం రాత్రి విడుదలైన ఎస్సై పరీక్ష ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించారు. కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం సత్తిరెడ్డిపేటకు చెందిన కొరిపూరి సూర్యప్రకాష్, ప్రత్తిపాడు రూరల్ మండలం ధర్మవరానికి చెందిన రెడ్డిపల్లి శ్రీధర్ బాబు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జిల్లా కాట్రేనికోన మండలం బలుసుతిప్ప గ్రామానికి చెందిన తిరుమాని లోకేశ్వరి, రామాడి కవిత, ఉప్పలగుప్తం మండలం ఎన్.కొత్తపల్లికి చెందిన కుంచే శ్రీలత ఈ ఘనత సాధించారు. సూర్యప్రకాష్ 2018లో ఇంజినీరింగ్ పూర్తి చేసినా ఎస్సై ఉద్యోగంపై ఇష్టంతో కష్టపడి ఈ ఘనత సాధించాడు. అతని తండ్రి శ్రీను గోకవరం ఆర్టీసీ డిపోలో కండక్టర్ కాగా, తల్లి సత్యవతి గృహిణి. అక్టోబర్ 14, 15 తేదీల్లో నిర్వహించిన ఎస్ఐ పరీక్షల్లో ఎంపికయ్యాడు. అలాగే శ్రీధర్ బాబు వ్యవసాయ నేపథ్యం కలిగిన రెడ్డిపల్లి సత్యనారాయణ, రాఘవమ్మ దంపతుల కుమారుడు. ఇద్దరు కుమారుల్లో పెద్దవాడైన ఆయన తొలుత 2013లో కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించి అమలాపురంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తూ ఎస్సై పరీక్షల్లో ఉత్తీర్ణుడయ్యారు. ఇక లోకేశ్వరి తిరుమాని సత్యానందం కుమార్తె. 7వ తరగతి వరకు ఎంపీపీయూపీ బలుసుతిప్ప, 8 నుంచి పదో తరగతి వరకు కందికుప్ప హైస్కూల్‌లో చదువుకుంది. తన కుటుంబ ఆర్థిక స్తోమత బాగులేకపోవడంతో మేనత్త కాలాడి వీరవేణి ఇంటి వద్ద ఉంటూ కాకినాడలో గాయత్రి జూనియర్ కాలేజీలో ఇంటర్, ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో బీఎస్సీ చదివింది. శ్యామ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొంది మొదటి బ్యాచ్‌లోనే ఎస్సైగా ఎంపికైంది. ఈ విజయం తన అత్తమ్మకే అంకితమని ఆమె గర్వంగా చెప్పారు. ఇదే గ్రామానికి చెందిన కవిత రామాడి కోటేశ్వరరావు, లక్ష్మి దంపతుల పెద్ద కుమార్తె. తండ్రి 1996 తుఫానులో మృతి చెందగా పిల్లలతో పాటు తల్లి కాకినాడ వెళ్లిపోయారు. కవిత భర్త కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో కానిస్టేబుల్. ఆమె పదో తరగతి వరకు సెయింట్ ఆన్స్ స్కూల్, ఇంటర్ నారాయణ జూనియర్ కళాశాల, ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశారు. అలాగే శ్రీలత ఎన్.కొత్తపల్లి సర్పంచ్ కుంచే చిట్టికుమారి, చిన్ని దంపతుల కుమార్తె. ఆమె స్థానిక సచివాలయం-2 పరిధిలో మహిళా పోలీసుగా విధులు నిర్వహిస్తున్నారు. వీరందరి విజయాలపై ఆయా గ్రామాల్లో అభినందనలు వెల్లువెత్తాయి.

నీటి ట్యాంకులో పడి ఇద్దరు చిన్నారుల దుర్మరణం


జస్వంత్ (ఫైల్)

రాజానగరం: అభం శుభం తెలియని ఇద్దరు చిన్నారులు నీటి ట్యాంకులో పడి దుర్మరణం చెందిన విషాద ఘటన తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం చక్రద్వారబంధం గ్రామంలో గురువారం జరిగింది. ఈ సంఘటనలో గట్టిం వినిత (4), కమ్మిల జస్వంత్ (4) మృత్యువాత పడ్డారు. గ్రామానికి చెందిన గట్టిం శ్రీనివాస్, దేవి దంపతులు, కమ్మిల రాము, గణేశ్వరి దంపతులు పక్కపక్కనే ఉన్న ఇళ్లల్లో నివసిస్తున్నారు. శ్రీనివాస్ దంపతులకు వినిత పెద్ద కుమార్తె. ఆమె తరువాత ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. రాము దంపతులకు జస్వంత్‌తో పాటు ఒక కుమార్తె కూడా ఉంది. వినిత, జస్వంత్ నర్సరీ చదువుతున్నారు. కాన్వెంట్‌కు వెళ్లి వచ్చిన తరువాత వీరిద్దరూ సాయంత్రం వినిత్ ఇంటి పైన ఉన్న వాటర్ ట్యాంకుకు ఉన్న నిచ్చెన ఎక్కి, ప్రమాదవశాత్తూ ఆ ట్యాంకులో పడిపోయారు. పిల్లలిద్దరూ చాలాసేపు కనిపించకపోవడంతో వారి తల్లిదండ్రులు వారి కోసం వెతికారు. చివరకు వాటర్ ట్యాంకులో చూడగా చిన్నారులిద్దరూ విగతజీవులై ట్యాంకులో తేలుతూ కనిపించారు. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. కళ్ల ముందు ఆడుతూ పాడుతూ చలాకీగా తిరిగే పిల్లల జీవితం విషాదాంతం కావడంతో ఇద్దరు చిన్నారుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. చిన్నారి వినిత తండ్రి శ్రీనివాస్ వాటర్ ట్రాక్టర్లపై ట్యాంకర్లు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే తన ఇంటి వాటర్ ట్యాంకుకు నిచ్చెన ఏర్పాటు చేసుకున్నాడు. ఆ నిచ్చెనే పిల్లల ఉసురు తీస్తుందనుకోలేదంటూ అతడి కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు. మరో మృతుడు జస్వంత్ తండ్రి రాము వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొడుకు బాగా చదువుకుని వృద్ధిలోకి వస్తాడనుకున్నామని, ఇంతలోనే తమ బిడ్డ జీవితం అర్ధాంతరంగా ముగిసిపోయిందని వారు రోదిస్తున్నారు.

ఘర్షణల్లో 12 మంది కేసు నమోదు

కొవ్వూరు: దొమ్మేరులో బుధవారం జరిగిన వివాహ విందులో పలువురి మధ్య ఘర్షణ చోటుచేసుకోవడంతో వేర్వేరు ఫిర్యాదులపై 12 మందిపై కేసు నమోదు చేశారు. ఈ విందులో జరిగిన గొడవపై అడిగినందుకు వెళ్తే తనను కొట్టారని చిన్నం రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్టు పట్టణ ఎస్సై బి.దుర్గాప్రసాద్ తెలిపారు. రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన యాళ్ల నరేంద్ర, యాళ్ల దివ్యతేజ, బొంతరాజు, యాళ్ల జ్ఞానతేజపై కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

ఇలా ఉంటే మరో కేసులో యాళ్ల జ్ఞానతేజ తన ఇంటికి వచ్చి కొట్టినట్టు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిన్నం సుధీర్‌తో పాటు ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు. చిన్నం వెంకటరత్నం, చిన్నం సోదామని, చిన్నం పండు, చిన్నం సుధీర్‌తో పాటు మరో నలుగురిపైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బుధవారం గ్రామానికి చెందిన చిన్నం హరిబాబు సోదరుడు రాజశేఖర్ వివాహ విందులో ఈ ఘర్షణలు చోటు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

(Xవ పేజీ తరువాయి...)

						పెచ్చు	సిమెంట్ రేకుల పశువుల పాక					
311	15	గ్రామ కంఠం	1-187/బి	307	ముత్యాల కుమారి భర్త సునీల్ కుమార్	సిమెంట్ రేకుల ఇల్లు	సిమెంట్ రేకుల బాత్ రూమ్	వెల్ల	ఖాళీ స్థలం	పెళ్ల అప్పల నర్సమ్మ		తాటి-4
48	ఆర్ యఫ్	-	2-11	49	గొర్లె ముత్తమ్మ భర్త సత్యనారాయణ	తాటాకుల ఇల్లు	ఖాళీ స్థలం	మెయిన్ రోడ్	మిడియం కృష్ణ	నారకొండ దుర్గమ్మ	సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల కోళ్ల పాక, చింత 2
49	ఆర్ యఫ్	-	1-136	50	మిడియం కృష్ణ తండ్రి వంశ్వానీ	రేకుల ఇల్లు ఆనుకొని రేకుల షెడ్	ఖాళీ స్థలం	మెయిన్ రోడ్	మిడియం కిరణ్‌కుమార్	గొర్లె ముత్తమ్మ	సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల వంటపాక, తాటాకుల పశువులపాక, దానిమ్మ1, జామ2 నిమ్మ6, మామిడి3, సీతాఫలం1 చింత6, కొబ్బరి1, పనస1, కరివేపాకు1, అరటి 10
50	ఆర్ యఫ్	-	1-137	51	మిడియం కిరణ్‌కుమార్ తండ్రి కృష్ణ	రేకుల ఇల్లు ఆనుకొని రేకుల షెడ్	ఖాళీ స్థలం	మెయిన్ రోడ్	ఖాళీ స్థలం	మిడియం కృష్ణ	తాటాకుల ఇల్లు సిమెంట్ రేకుల బాత్‌రూమ్ తాటాకుల కోళ్లపాక, పశువుల నీళ్ళ కుండి, మామిడి5, జామ1, పనసకాయ1, వేపకు1, నిమ్మ3 చింత3, బొప్పాయి1, అరటి4 ఎర్రచందనం3, మునగ1
51	74	జి.డి. పట్టా భూమి	2-19	52	మిడియం రాములమ్మ తండ్రి తమ్మయ్య	రేకుల ఇల్లు	మెయిన్ రోడ్	ఖాళీ స్థలం	సిసి రోడ్	మిడియం లక్ష్మమ్మ	సిమెంటు రేకుల బాత్‌రూమ్, తాటాకుల కోళ్ల పాక, తాటాకుల వంట పాక, చింత1, జామ1, నిమ్మ2, మామిడి2 కొబ్బరి1, దానిమ్మ1, పనస1 సీతాఫలం2, బొప్పాయి2
52	74	జి.డి. పట్టా భూమి	-	53	వినాయకుని గుడి	రేకుల ఇల్లు	..	..	..	..	..
53	74	జి.డి. పట్టా భూమి	2-14	54	మిడియం బాలమ్మ తండ్రి తమ్మయ్య	తాటాకుల ఇల్లు	మెయిన్ రోడ్	ఖాళీ స్థలం	మిడియం రాములమ్మ	సోడె కన్నమ్మ	సిమెంట్ రేకుల బాత్‌రూమ్ తాటాకుల వంటపాక, తాటాకుల కోళ్ల పాక, తాటాకుల మేకలపాక, జామ3 మామిడి7, సీతాఫలం18, తాటి2 కొబ్బరి1, చింత1, అరటి4
54	74	జి.డి. పట్టా భూమి	1-137	55	సోడె కన్నమ్మ భర్త రాములు (లేట్)	తాటాకుల ఇల్లు	మెయిన్ రోడ్	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	మిడియం బాలమ్మ	సిమెంట్ రేకుల బాత్‌రూమ్ తాటాకుల వంటపాక, తాటాకుల పశువుల పాక, సీతాఫలం2, జామ3, నిమ్మ2 మామిడి1, పనసకాయ1
55	74	జి.డి. పట్టా భూమి	-	56	దుర్గా బండ	పూజారి	...	...	...	...	...
56	74	జి.డి. పట్టా భూమి	-	57	అంగన్‌వాడి సెంటర్	ఆర్‌సిసి బిల్డింగ్	...	...	...	...	మునగ 1
57	74	జి.డి. పట్టా భూమి	-	58	ప్రభుత్వ ఆశ్రమ బాలికల పాఠశాల (యమ్.పి)	ఆర్‌సిసి బిల్డింగ్	...	...	...	...	జామ 18, మామిడి 3, వేప 1 వెదురు 1, సీతాఫలం 1, టేకు2, మునగ2
58	74	జి.డి. పట్టా భూమి	-	59	గ్రామ సచివాలయం	ఆర్‌సిసి బిల్డింగ్	...	...	...	...	మామిడి 1, తాటి 1, ఉసిరి 1 వేప 1,
59	71	జి.డి. పట్టా భూమి	1-135	60	గోటకొండ సత్యనారాయణ తండ్రి వెంకటరత్నం	రేకుల ఇల్లు	మెయిన్ రోడ్	గ్రామ సచివాలయం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	సిమెంటు రేకుల బాత్‌రూమ్, తాటి 5
60	71	జి.డి. పట్టా భూమి	1-142	61	ఆదు లక్ష్మయ్య తండ్రి ముత్యాలు	తాటాకుల ఇల్లు ఆనుకొని తాటాకుల షెడ్	మెయిన్ రోడ్	ఖాళీస్థలం	దారి	సచివాలయం	సిమెంటు రేకుల బాత్‌రూమ్,తాటాకుల వంటపాక, తాటాకుల పశువులపాక మోటర్ 1,తాటాకుల కోళ్లపాక, వేప 1, మామిడి 8, ఎర్రచందనం 1, నిమ్మ1 సీతాఫలం 8, చింత 1, జామ 1, అరటి 10, బత్తాయి2, కొబ్బరి2, తాటి4
61	71	జి.డి. పట్టా భూమి	-	62	వరియం నారమ్మ భర్త లక్ష్మయ్య	రేకుల ఇల్లు	మెయిన్ రోడ్	దారి	వరియం బుచ్చిరాజు	దారి	సిమెంటు రేకుల బాత్‌రూమ్ మామిడి 2, బొప్పాయి 1 సీతాఫలం 1, అరటి 3
62	71	జి.డి. పట్టా భూమి	1-131	63	వరియం బుచ్చిరాజు తండ్రి రామయ్య	రేకుల ఇల్లు	మెయిన్ రోడ్	దారి	మడకం లక్ష్మి	వరియం నారమ్మ	సిమెంటు రేకుల షెడ్ బండి మండి, సిమెంటు రేకుల బాత్‌రూమ్, తాటాకుల వంటపాక జామ 1, నిమ్మ 1, కొబ్బరి 1, సీతాఫలం 1, టేకు 1
63	71	జి.డి. పట్టా భూమి	1-130	64	మడకం లక్ష్మి భర్త ముత్యాలు	రేకుల ఇల్లు	మెయిన్ రోడ్	దారి	ఖాళీస్థలం	వరియం బుచ్చిరాజు	సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్ రూమ్ తాటాకుల కోళ్లపాక, మామిడి1 జామ 1, సీతాఫలం 1, ఉసిరి 1 మోటర్ రూమ్
64	...	జి.డి. పట్టా భూమి	...	65	సొసైటీ మరియు ఆర్‌బికె బిల్డింగ్	ఆర్‌సిసి బిల్డింగ్	..	...	...	...	
65	71	జి.డి. పట్టా భూమి	1-138	66	వరియం లక్ష్మయ్య తండ్రి రామయ్య	రేకుల ఇల్లు	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	వరియం శ్రీరాములు	సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల వంట షెడ్ సిమెంటు రేకుల పశువుల షెడ్ దానిమ్మ 1, పనస 1, జామ 1 కరివేపాకు 1, మామిడి 2, నిమ్మ 1 చింత 1, అరటి 4
66	71	జి.డి. పట్టా భూమి	2-17	67	వరియం శ్రీరాములు తండ్రి లక్ష్మయ్య	తాటాకుల ఇల్లు	ఖాళీస్థలం	ఖాళీస్థలం	వరియం వెంకటేశ్వర్లు	వరియం లక్ష్మయ్య	తాటాకుల వంట పాక, సిమెంటు రేకుల బాత్‌రూమ్, సిమెంటు రేకుల షెడ్, మోటారు, పశువులపాక, తాటాకుల కోళ్లపాక, నిమ్మ 2, జామ3 మామిడి 3, సీతాఫలం 7, చింత 6, కొబ్బరి 1, పనస 1, కరివేపాకు1, అరటి10
67	71	జి.డి. పట్టా భూమి	1-133	68	వరియం వెంకటేశ్వర్లు తండ్రి లక్ష్మయ్య	తాటాకుల ఇల్లు	దారి	దారి	ఖాళీస్థలం	వరియం శ్రీరాములు	సిమెంటు రేకుల బాత్‌రూమ్, తాటాకుల కోళ్లపాక, తాటాకుల ధాన్యం పాక, జామ3, తాటి2, మామిడి 1, మునగ1
68	71	జి.డి. పట్టా భూమి	1-132	69	వరియం చిరంజీవి తండ్రి లక్ష్మయ్య	ఆర్‌సిసి బిల్డింగ్ ఆనుకొని రేకుల షెడ్	దారి	పాఠశాల దారి	వరియం వెంకటేశ్వర్లు	ఖాళీస్థలం	సిమెంటు రేకుల బాత్‌రూమ్, సిమెంటు రేకుల వంట షెడ్ సీతాఫలం 1, నిమ్మ 1, వేప 1 జామ 2, తాటి 1, కరివేపాకు 1

(మిగతా... XIV వ పేజీలో...)

(XIII వ పేజీ తరువాయి..)

69	73	జి.డి. పట్టా భూమి	2-50	70	అను కన్నమ్మ భర్త తమ్మయ్య	తాటాకుల ఇల్లు ఆనుకొని తాటాకుల షెడ్	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	పాకాల దారి	సిమెంటు రేకుల బాత్‌రూమ్, తాటాకుల మేకల పాక, తాటాకుల ధాన్యం పాక, ఎర్రచందనం1, చింత1
70	72	జి.డి. పట్టా భూమి	2-51	71	అను తమ్మయ్య తండ్రి బుచ్చయ్య	తాటాకుల ఇల్లు	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	సిమెంటు రేకుల బాత్‌రూమ్, తాటాకుల వంటపాక, చింత 1 నిమ్మ 1, బత్తాయి 1, జామ 1
71	64	జి.డి. పట్టా భూమి	1-15	72	మిడియం సత్యనారాయణ తండ్రి లక్ష్మయ్య	పెంకుటిల్లు ఆనుకొని రేకుల షెడ్	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	సిమెంటు రేకుల బాత్‌రూమ్, సిమెంటు రేకుల వంట షెడ్, తాటాకుల పశువుల పాక, తాటాకుల మేకల పాక, సిమెంటు రేకుల ధాన్యం షెడ్, మామిడి 1
72	64	జి.డి. పట్టా భూమి	1-40	73	మిడియం దుర్గయ్య తండ్రి చిన్నప్ప	రేకుల ఇల్లు	ఖాళీస్థలం	ఖాళీస్థలం	సి.సి.రోడ్డు	ఖాళీస్థలం	సిమెంటు రేకుల బాత్‌రూమ్, మామిడి1 చింత 8, తాటి 1, వేప 1
73	65	జి.డి. పట్టా భూమి	2-41	74	అను దుర్గారావు తండ్రి పాపయ్య	రేకుల ఇల్లు	ఖాళీస్థలం	ఖాళీస్థలం	సోడె ప్రసాద్	ఖాళీస్థలం	సిమెంటు రేకుల ఇల్లు, సిమెంటు రేకుల బాత్‌రూమ్, రేకుల పందిరి తాటాకుల వంట పాక, జామ1, తాటి3
74	65	జి.డి. పట్టా భూమి	2-61	75	సోడె ప్రసాద్ తండ్రి వెంకయ్య	తాటాకుల ఇల్లు	ఖాళీస్థలం	దారి	సోడె వెల్లమ్మ	అను దుర్గారావు	సిమెంటు రేకుల బాత్ రూమ్ నిమ్మ 1
75	65	జి.డి. పట్టా భూమి	2-54	76	సోడె వెల్లమ్మ భర్త కన్నయ్య	తాటాకుల ఇల్లు	ఖాళీస్థలం	దారి	సోడె నర్సింహులు	సోడె ప్రసాద్	సిమెంటు రేకుల బాత్‌రూమ్ మామిడి 2, బత్తాయి 1
76	65	జి.డి. పట్టా భూమి	2-55	77	సోడె నరసింహారావు తండ్రి కన్నయ్య	తాటాకుల ఇల్లు	అను సీతయ్య	దారి	ఖాళీస్థలం	సోడె వెల్లమ్మ	సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల పశువుల పాక, మునగ 1, జామ 3
77	65	జి.డి. పట్టా భూమి	2-56	78	అను సీతయ్య తండ్రి వీరయ్య	తాటాకుల ఇల్లు	ఖాళీస్థలం	సోడె నరసింహులు	ఖాళీస్థలం	ఖాళీస్థలం	సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల వంట పాక, నిమ్మ 1 జామ 1, మునగ 1, తాడి 2
78	65	జి.డి. పట్టా భూమి	2-58	79	అను గంగయ్య తండ్రి పాపయ్య	తాటాకుల ఇల్లు	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల పశువుల పాక, తాటాకుల ధాన్యం పాక, [illegible] గడి వేప 1, చింత 1, నిమ్మ 2 తాటి 5, బొప్పాయి 2, కరివేపాకు 4 సీతాఫలం 1, మామిడి 1
79	65	జి.డి. పట్టా భూమి	2-59	80	అను చిన్నయ్య తండ్రి పాపయ్య	తాటాకుల ఇల్లు ఆనుకొని తాటాకుల షెడ్	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	అను ముత్యమ్మ	సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల పశువుల పాక, తాటాకుల మేకల పాక, తాటాకుల పావురాల పాక, తాటాకుల ధాన్యం పాక, తాటాకుల పందిరి, జామాయిల్ 1 మామిడి 1, మునగ 1, బొప్పాయి 2 సుబాబుల్ 1
80	65	జి.డి. పట్టా భూమి	2-60	81	అను ముత్యమ్మ భర్త పాపయ్య	తాటాకుల ఇల్లు	దారి	ఖాళీస్థలం	అను చిన్నయ్య	దారి	సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల వంట పాక సిమెంటు నీళ్లకుండి, చింత 1
81	65	జి.డి. పట్టా భూమి	2-63	82	సోడె బొజ్జి తండ్రి మల్లయ్య	తాటాకుల ఇల్లు	దారి	ఖాళీస్థలం	దారి	సోడె తమ్మయ్య	...
82	65	జి.డి. పట్టా భూమి	2-62	83	సోడె తమ్మయ్య తండ్రి బొజ్జి	తాటాకుల ఇల్లు	దారి	ఖాళీస్థలం	సోడె బొజ్జి	ఖాళీస్థలం	సిమెంటు రేకుల బాత్ రూమ్ తాటాకుల కోళ్ల పాక, వేప 1
83	65	జి.డి. పట్టా భూమి	..	84	గ్రామ ప్రభుత్వ బావి	ఆర్‌సిసి స్లాబ్ (ట్యాప్)	..	..	..	..	..
84	65	జి.డి. పట్టా భూమి	..	85	అను లక్ష్మణరావు తండ్రి పిచ్చయ్య	తాటాకుల ఇల్లు	దారి	దారి	అను పిచ్చయ్య	ఖాళీస్థలం	మోటర్, నిమ్మ 1 , జామ 1
85	65	జి.డి. పట్టా భూమి	2-53	86	అను పిచ్చయ్య తండ్రి లచ్చయ్య	తాటాకుల ఇల్లు	దారి	దారి	సోడె బుచ్చమ్మ	అను లక్ష్మణరావు	సిమెంటు రేకుల బాత్ రూమ్ దానిమ్మ 1, మామిడి 1 చింత 1, జామ 1
86	65	జి.డి. పట్టా భూమి	2-57	87	సోడె బుచ్చమ్మ భర్త వెంకయ్య	తాటాకుల ఇల్లు ఆనుకొని తాటాకుల షెడ్	దారి	దారి	ఖాళీస్థలం	అను పిచ్చయ్య	సిమెంటు రేకుల బాత్‌రూమ్
87	68	జి.డి. పట్టా భూమి	..	88	పంచాయతీ బోర్ షెడ్	మోటర్	..	..	..	..	..
88	9	జి.డి. పట్టా భూమి	5-1	89	కూర రాలమ్మ భర్త రేబు కృష్ణమూర్తి	తాటాకుల ఇల్లు	కూర దుర్గారావు	ఖాళీస్థలం	దారి	ఖాళీస్థలం	సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల వంట పాక, తాటాకుల కోళ్లపాక, తాటాకుల పశువులపాక దానిమ్మ 1, నిమ్మ 1, జామ 6 అరటి 10, బొప్పాయి 1, మామిడి2
89	9	జి.డి. పట్టా భూమి	5-5	90	కూర దుర్గారావు తండ్రి రాజులు	తాటాకుల ఇల్లు	ఖాళీస్థలం	కూర రాలమ్మ	దారి	ఉయికా నాగేశ్వరరావు	తాటాకుల కోళ్ల పాక, తాటాకుల ధాన్యంపాక, తాటాకుల పశువుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ షెడ్, తాటాకుల పందిరి, మామిడి 5, చింత 3, నిమ్మ 4, బొప్పాయి 1, అరటి 4, ఎర్రచందనం 3, జామ 1, మునగ 1, సీతాఫలం 1, పాల చెట్టు 1, కుంకుడు 1, పశువుల నీళ్ల కుండి 1
90	9	జి.డి. పట్టా భూమి	5-4	91	ఉయికా నాగేశ్వరరావు తండ్రి ముత్తయ్య	తాటాకుల ఇల్లు	రోడ్	ఖాళీస్థలం	కూర దుర్గారావు	ఖాళీస్థలం	తాటాకుల వంటపాక, పశువుల నీళ్లకుండి, సిమెంటు రేకుల బాత్ రూమ్, తాటాకుల పశువులపాక తాటాకుల కోళ్లపాక, తాటాకుల పందిరి, మామిడి 2, జామ 4, నిమ్మ 3, చింత 1, ఎర్రచందనం3 సీతాఫలం1, అరటి 1, బొప్పాయి 1, తాడి 5, వేప 1, కుంకుడు 1
91	68	జి.డి. పట్టా భూమి	..	92	ఉయికా గణేష్ తండ్రి లక్ష్మయ్య	తాటాకుల ఇల్లు	ఖాళీస్థలం	రోడ్	దారి	ఖాళీస్థలం	సిమెంటు గోడల తాటాకుల ఇల్లు వంటపాక, తాటాకుల కోళ్లపాక
92	9	జి.డి. పట్టా భూమి	5-3	93	పైడా రామయ్య తండ్రి లక్ష్మయ్య	రేకుల ఇల్లు	రోడ్	ఖాళీస్థలం	ఖాళీస్థలం	జాడి కుమారి	సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల షెడ్, సిమెంటు రేకుల వంటపాక, సిమెంటు రేకుల కోళ్లపాక, బొప్పాయి 2, నిమ్మ 2, మామిడి 2
93	9	జి.డి. పట్టా భూమి	5-2	94	జోగా కుమారి భర్త కన్నయ్య	రేకుల ఇల్లు	రోడ్	ఖాళీస్థలం	ఉయికా పెద రామయ్య	ఖాళీస్థలం	సిమెంటు రేకుల బాత్‌రూమ్, ఇనుప రేకుల షెడ్, సీతాఫలం 8, మామిడి 8, వేప 1, గానుగ 1, తాటి 1, కరివేపాకు1, అరటి 2, ఉసిరి 1, దానిమ్మ 1, కొబ్బరి 1, బొప్పాయి 2, టేకు 2, నిమ్మ 1
94		జి.డి. పట్టా భూమి		95	ఆంజనేయస్వామి గుడి	రేకుల ఇల్లు	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	...
95	69	జి.డి. పట్టా భూమి	5-111	96	కూర లక్ష్మయ్య తండ్రి రాజయ్య	తాటాకుల ఇల్లు	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	దారి	సిమెంటు రేకుల బాత్‌రూమ్, తాటాకుల పందిరి, తాటాకుల కోళ్లపాక, తాటాకుల ధాన్యం పాక మామిడి 2, జామ 2, సీతాఫలం 1 అరటి 5, జామాయిల్ 3



సిటీస్ నిధులతో అభివృద్ధి చేసిన విశాఖలోని హెచ్‌బీ కాలనీ ప్రైమరీ పాఠశాల

విద్యా శిఖరం.. విశాఖ నగరం

విశాఖ కేంద్రంగా... విద్యా వెలుగులు..!

- అమ్మ ఒడితో బడిబాట పడుతున్న విద్యార్థులు
- నాడు–నేడుతో మారిన విద్యాలయాల రూపురేఖలు
- ఉన్నత చదువులకు భరోసాగా జగనన్న విద్యా, వసతి దీవెన
- విద్యామణిహారంగా నిలుస్తున్న ఆంధ్రా యూనివర్సిటీ
- విశాఖకు తరలివస్తున్న అంతర్జాతీయ విద్యా సంస్థలు



నాడు–నేడు మొదటి దశలో అభివృద్ధి చేసిన పెందుర్తి మండలం సరిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రాంగణం

విశాఖ విద్య: ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల విద్యార్థుల చదువులకు విశాఖ నగరం కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తుండటంతో విశాఖ కేంద్రంగా విద్యా వెలుగులు విరజిమ్ముతున్నాయి. నాడు–నేడుతో ప్రభుత్వ స్కూళ్లు సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకున్నాయి. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడుల్లో ఇంగ్లిష్ మీడియంతో డిజిటల్ విద్యాబోధన సాగుతోంది. అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు నిరుపేద విద్యార్థుల చదువులకు ఆర్థిక భరోసాగా నిలిచాయి.

బడిలో పౌష్టిక విందు

జిల్లాలో ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలోని 583 పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 79,627 మంది విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన జగనన్న గోరుముద్ద పేరిట మధ్యాహ్నం వేళ భోజనం అందిస్తున్నారు.దీన్ని సరఫరా చేసేందుకు 1,019 మంది పనిచేస్తుండగా, వీరికి నెలకు రూ.3 వేల చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నారు. మధ్యాహ్న భోజనం తయారీ కోసం 268 పాఠశాలలకు వంట పాత్రల కిట్లు పంపిణీ చేశారు. 2023 మార్చి నెల నుంచి విద్యార్థుల్లో రక్తహీనత తగ్గించేందుకు ప్రతి రోజు ఉదయం రాగిజావ అందిస్తున్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణ, ప్రాంగణం పరిశుభ్రత కోసం 671 మంది ఆయాలను నియమించారు. వీరికి నెలకు రూ.6 వేల చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నారు.

విద్యా, వసతి దీవెన..

సంవత్సరం	విద్యాదీవెన సంఖ్య	ఇచ్చిన మొత్తం	వసతి దీవెన విద్యార్థులు	ఇచ్చినమొత్తం
2019–20	7660	22,17,65,190	6249	5,91,77,500
2020–21	7936	17,46,33,738	7454	7,07,52,500
2021–22	8552	10,21,51,063	8092	5,12,17,800
2022–23	8857	10,18,25,325	7837	4,86,89,900
మొత్తం	33,005	60,03,75,316	29632	22,98,37,700

109 స్కూళ్లలో అదనపు భవనాలు

భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నాడు–నేడు రెండో దశలో అదనపు గదుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చారు. జిల్లాలో 109 స్కూళ్లలో రూ.57.95 కోట్లతో అదనపు గదులు నిర్మిస్తున్నారు. జీవీఎంసీ పరిధిలో విశాఖ నగరంలో ఉన్న 40 స్కూళ్లను సిటీస్ ప్రాజెక్టులో భాగంగా రూ.65 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. నాడు–నేడు మొదట దశలో అభివృద్ధి చేసిన పాఠశాలల్లో భద్రత నిమిత్తం 86 మంది నైట్ వాచ్‌మెన్‌లను నియమించారు. వీరికి నెలకు రూ.6 వేల వేతనం ఇస్తున్నారు.

ఆరు హైస్కూళ్లలో ఇంటర్ విద్య

ఆడ పిల్లలకు ఉన్నత విద్యను చేరువలోకి తీసుకురావాలనే లక్ష్యంతో జిల్లాలో ఆరు హైస్కూళ్లను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేశారు. డిమాండ్ మేరకు ఎంపీసీ, బైపీసీ, సీఈసీ కోర్సులను నిర్వహిస్తున్నారు. హైస్కూళ్లలో పనిచేస్తున్న అర్హత ఉన్న స్కూల్ అసిస్టెంట్లు 55 మందికి అదనపు ఇంక్రిమెంటుతో ఆర్థిక ప్రయోజనం కల్పించి విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన కోసం నియమించారు. మన విద్యార్థులు జాతీయ స్థాయిలో పోటీ పడేలా జిల్లాలో ప్రభుత్వ ఆధ్వర్యంలోని 19 పాఠశాలల్లో 2023–24 విద్యా సంవత్సరం నుంచి సీబీఎస్‌సీ సిలబస్‌తో బోధన ప్రారంభించారు.

డిజిటల్ విధానంలో చదువులు

డిజిటల్ విద్యాబోధనలో భాగంగా రెండు విడతలుగా జిల్లాలో 132 ఉన్నత పాఠశాలల్లో 1,185 ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్(ఐఎఫ్‌టీ), 287 ప్రాథమిక పాఠశాలల్లో 507 స్మార్ట్ టీవీలను ఏర్పాటు చేశారు. 8వ తరగతి చదువుతున్న 11,223 మంది విద్యార్థులు, వీరికి పాఠాలు బోధిస్తున్న 1,116 మంది ఉపాధ్యాయులకు కలిపి మొత్తం 12,339 బైజూస్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఒక్కో ట్యాబ్ ఖరీదు రూ.32,088 కాగా.. వీటి కోసమని మొత్తం రూ.39,59,33,832 ఖర్చుచేశారు.

ప్రైవేటులోనూ ఉచిత విద్య

ప్రైవేటు పాఠశాలల్లోనూ ఉచిత విద్య అందించేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో జిల్లాలో 2,006 మంది విద్యార్థులకు మేలు జరిగింది. వీరంతా కార్పొరేట్, ప్రైవేటు స్కూళ్లలో ఉచితంగానే చదువుకుంటున్నారు. జగనన్న విద్యాకానుక పేరిట పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బూట్లు, సాక్సులు, మూడు జతల యూనిఫాం, బెల్టులు, డిక్షనరీ, స్కూల్ బ్యాగ్ అందిస్తున్నారు. ఇలా ఏడాదికి సుమారు జిల్లాలో రూ.20 కోట్ల ఖరీదైన వస్తువులను పంపిణీ చేస్తున్నారు.

ఆవిష్కరణలకు వేదికగా ఆంధ్రా వర్సిటీ

ఆంధ్రా యూనివర్సిటీ విశాఖకు విద్యామణిహారంగా నిలుస్తోంది. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతిష్టాత్మకంగా వర్సిటీలో ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. స్టార్ట్–అప్‌ల రూప కల్పనలో భాగంగా అంతర్జాతీయ స్థాయిలో 140 సంస్థలు పనిచేస్తున్నాయి. వీటిని 20 నుంచి 25 ఏళ్ల యువకులే నిర్వహిస్తుండటం గమనార్హం. ఆవిష్కరణలకు వేదికగా నిలుస్తున్న ఆంధ్రా వర్సిటీకి వివిధ దేశాల నుంచి కూడా విద్యార్థులు వస్తుండటంతో గతంలో ఎన్నడూ లేని విధంగా వసతులు పెంపొందించారు.

అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలు

విభజన చట్టంలో భాగంగా విశాఖ కేంద్రంగా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం), ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ (ఐఐపీఈ) వంటి అంతర్జాతీయ విద్యాసంస్థలు మంజూరైనా గత టీడీపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే వీటికి స్థల కేటాయింపులు జరిగాయి. వీటికి వస్తున్న ఆదరణతో మరికొన్ని అంతర్జాతీయ విద్యా సంస్థలు విశాఖలో ఏర్పాటు చేసేందుకు ముందుకొస్తున్నాయి.

నాలుగేళ్లలో అమ్మ ఒడి పథకం లబ్ధి ఇలా..

సంవత్సరం	విద్యార్థుల సంఖ్య	మంజూరైన మొత్తం (రూ.కోట్లలో)
2019	1,95,442	293.16
2020	2,02,042	303.06
2021	1,75,065	262.60
2022	1,70,467	255.70
మొత్తం	7,43,016	1,114.52

నాడు-నేడు వివరాలు

ఎంపికచేసిన	స్కూళ్లు	మంజూరైన మొత్తం (రూ.కోట్లలో)
మొదటి దశ	165	52.38
రెండో దశ	314	133.41

జిల్లాలో జూనియర్ కాలేజీలు: 168
బాలురు: 21,749
బాలికలు: 19,346
మొత్తం: 41,095

ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లు : 1,389
ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు : 90,866
ఎయిడెడ్ స్కూళ్లలో.. : 4,884
ప్రైవేటు స్కూళ్లలో.. 2,95,986
మొత్తం విద్యార్థులు (1 నుంచి 10వ తరగతి) : 3,91,736

ఉపాధ్యాయులు

ప్రభుత్వ స్కూళ్లలో.. : 3,642
ఎయిడెడ్ స్కూళ్లలో..: 116
ప్రైవేటు స్కూళ్లలో.. 7,728
జిల్లాలో మొత్తం ఉపాధ్యాయులు:11,468

96	69	జి.డి. పట్టా భూమి	5-112	97	కూర జోగయ్య తండ్రి తమ్మయ్య	తాటాకుల ఇల్లు	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	దారి	సిమెంటు రేకుల బాత్‌రూమ్, తాటాకుల పందిరి, తాటాకుల కోళ్లపాక, తాటాకుల ధాన్యం పాక తాటాకుల పశువులపాక, అరటి 2, ఉసిరి 1, దానిమ్మ 1, కొబ్బరి 1 మామిడి 3, బొప్పాయి 2, టేకు 2 నిమ్మ 1, సీతాఫలం 3
97	69	జి.డి. పట్టా భూమి	5-113	98	ఉయికా నాగేశ్వరరావు తండ్రి రాజులు	రేకుల ఇల్లు	ఖాళీస్థలం	ఖాళీస్థలం	దారి	ఖాళీస్థలం	సిమెంటు రేకుల షెడ్, సిమెంటు రేకుల బాత్‌రూమ్, తాటాకుల వంటపాక, తాటాకుల పశువుల, తాటాకుల కోళ్లపాక, పాల చెట్టు, నిమ్మ 1, జామ 1, సీతాఫలం 1 బొప్పాయి 2, కుంకుడు1, మునగ1
98	69	జి.డి. పట్టా భూమి	4-65	99	ఉయికా రామకృష్ణ తండ్రి రాజులు	తాటాకుల ఇల్లు	ఖాళీస్థలం	ఖాళీస్థలం	దారి	ఖాళీస్థలం	సిమెంటు రేకుల బాత్‌రూమ్, సిమెంటు రేకుల ఇల్లు, తాటాకుల ట్రైసికిల్ పాక, పశువుల నీళ్లకుండి, చింత1 దానిమ్మ 1, నిమ్మ 1
99	69	జి.డి. పట్టా భూమి	5-114	100	కూర సత్యం తండ్రి బుచ్చయ్య	ఇంటి పునాది	సోడె రాజయ్య	ఖాళీస్థలం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	సిమెంటు రేకుల బాత్‌రూమ్, తాటాకుల పశువుల పాక, తాటాకుల మేకల పాక, తాటాకుల కోళ్ళపాక, మామిడి 1, జామ1, సీతాఫలం 1
100	69	జి.డి. పట్టా భూమి	5-115	101	సోడె రాజయ్య తండ్రి రామయ్య	తాటాకుల ఇల్లు	ఖాళీస్థలం	కూర సత్యం	ఖాళీస్థలం	ఖాళీస్థలం	సిమెంటు రేకుల బాత్‌రూమ్, తాటాకుల పందిరి
101		జి.డి. పట్టా భూమి		102	ముత్యాలమ్మతల్లిగుడి	తాటాకుల గుడి పందిరి	...	...	...	...	...
102		జి.డి. పట్టా భూమి		103	కూర రాజయ్య తండ్రి లక్ష్మయ్య	తాటాకుల ఇల్లు	ఖాళీస్థలం	రోడ్	ఖాళీస్థలం	రోడ్	తాటాకుల ఇల్లు
103		జి.డి. పట్టా భూమి		104	పతియం పవన్ తండ్రి వెంకటేశ్వర్లు	సిమెంట్ గోడల రేకుల ఇల్లు	రోడ్	ఖాళీస్థలం	రోడ్	ఖాళీస్థలం	సిమెంట్ గోడల రేకుల ఇల్లు ఇంటి ముందు రేకుల పందిరి అరటి 2.

ఈ కట్టడముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఏటపాక యూనిట్ 2, చింతూరు వారి కార్యాలయము నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళల లో ఏ సమయములోనైన తనిఖీ చేసుకోవచ్చు.

సం/- **ఎస్.సరళ వందనం,**
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ),
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం



మధురానగర్‌లో



సింగ్‌నగర్‌లో



ప్రకాశరావు పేటలో

ప్రభుత్వ కాలేజీలకు మంచిరోజులు



ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు మంచి రోజులు వచ్చాయి. నాడు–నేడు కార్యక్రమంలో కాలేజీల అభివృద్ధి నిధుల కేటాయింపులు హర్షించదగ్గ విషయం. ఇంటర్మీడియెట్‌లో నాణ్యమైన విద్య అందించేలా శ్రద్ధ తీసుకుంటున్నాం. ప్రాక్టికల్ నిర్వహణ కూడా షెడ్యూల్ మేరకు జరుగుతున్నాయి.

– రాయల సత్యనారాయణ, ఆర్‌ఐవో, విశాఖపట్నం

చదువుల రూపు మారింది



ప్రభుత్వ బడుల్లో చదువులు పూర్తిగా మారిపోయాయి. ఇంగ్లిష్ మీడియం బోధనతో స్కూళ్లకు డిమాండ్ పెరిగింది. ఇంటరాక్టివ్ ప్లాట్‌ఫామ్ (ఐఎఫ్‌పీ) ఏర్పాటుతో ప్రపంచమే తరగతిలోకి వచ్చింది. ప్రభుత్వ బడుల బలోపేతానికి ఇది ఎంతో దోహదం చేస్తోంది.

– ఇమంది పైడిరాజు, హెచ్‌ఎం, అడవివరం జడ్పీ హైస్కూల్, విశాఖపట్నం

దర్జాగా చదువుకుంటున్నాం



పేదరికంతో చదువుకు దూరమైపోతానేమోననే భయం ఏర్పడింది. కానీ అమ్మ ఒడి పథకం ద్వారా ప్రతీ ఏడాది రూ.15 వేలు అందుతుండటంతో దర్జాగా, ధైర్యంగా చదువు సాగుతోంది. నాలాంటోళ్ల కోసమే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇలాంటి పథకాలు పెట్టినట్లు ఉంది. ఇంటర్ పూర్తి చేసి, ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో ఉన్నత చదువులు కూడా పూర్తి చేస్తాను.

– కోరిబిల్లి రమ్య, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, విశాఖపట్నం



ఫ్యాషన్

కొప్పులో నక్షత్రాలు



విరిసిన పువ్వులే కాదు... మెరిసే నక్షత్రాలు...
ఎగిరే సీతాకోక చిలుకలు...
తలకట్టులో చేరి సందడి చేస్తే...
ఏ వేడుకైనా ప్రత్యేకంగా నిలిచిపోవాల్సిందే.



కేశాలంకరణలో జ్యువెలరీ ఎప్పుడూ స్పెషల్ అట్రాక్షన్‌గానే నిలుస్తుంది. దీనికి తగినట్టు డిజైనర్లు బంగారు, డైమండ్ జ్యువెలరీతో పోటీపడుతూ ఇతర లోహాలతోనూ తయారు చేస్తున్నారు. తక్కువ ధరలో అందరికీ అందుబాటులో ఉండేలా చూస్తున్నారు.

హెయిర్ ఫాయిలింగ్

గ్లిట్టర్ మెరుపులు కేశాలంకరణకు ఉపయోగించేవారు గతంలో. ఇప్పుడు సిల్వర్, గోల్డ్ ఫాయిల్ పేపర్స్‌తో కేశాలంకరణలో మెరుపులు తీసుకువస్తున్నారు. క్రిస్మస్, న్యూ ఇయిర్ పార్టీలకు యువత ఫాయిలింగ్ మెరుపును కొత్తగా జోడిస్తున్నాయి.

కొప్పు కొప్పుకో తీరు

గోల్డెన్ కలర్ ఫ్లవర్స్, బటర్ ఫ్లైస్, మూన్ అండ్ స్టార్స్.. వంటివి వివిధ రకాల పరిమాణాల్లో ఉండే పిన్స్ వంటివి రూ.100 నుంచి అందుబాటులో ఉన్నాయి. డిజైన్, సెట్స్‌ను బట్టి వేల రూపాయల వరకు ఈ బాబీ పిన్స్ ధర పలుకుతున్నాయి.


నవరత్నాల వెలుగులు

బంగారు ఆభరణాలలో నవరత్నాల హంగులను చూస్తుంటాం. ఇప్పుడు ఈ అందం తలకెక్కి కొత్తగా మెరుస్తోంది. క్రిస్టల్స్, స్వరోస్కి, ఇతర స్టోన్స్ ఉన్న పిన్స్ నైట్ టైమ్ వేడుకల్లో తలలో అందంగా మెరిసిపోతున్నాయి.

క్రిస్మస్ కళ

క్రిస్మస్ ట్రీ థీమ్ ఏంటి?

క్రిస్మస్ కాంతులు సమీపించాయి.
బెంగళూరులో 100 అడుగుల నిటారుగా
ఇండియాలోనే ఎత్తయిన క్రిస్మస్ ట్రీ వెలిసింది.
క్రిస్మస్ వచ్చిందంటే ఇంటింటా స్త్రీలు, పిల్లలు
క్రిస్మస్ ట్రీని అలంకరించేందుకు ఉత్సాహపడతారు.
క్రిస్మస్ ట్రీని అనేక థీమ్‌లతోఅలంకరించవచ్చు.
క్రిస్మస్ ట్రీ కథనూ ఈ సారి
అనువైన థీమ్‌లను తెలుసుకుందాం.



క్రిస్మస్ అంటే ప్రపంచమంతా నక్షత్రాలు పూసే వేళ. కేకులు సువాసనలు వెదజల్లే వేళ. కానుకలు రిబ్బన్ ముక్కల్లో అందంగా ప్యాక్ అయ్యే వేళ, శాంటా కోసం పిల్లలు ఎదురు చూసే వేళ, ప్రతి ఇంట్లో క్రిస్మస్ చెట్టు చిగురించే వేళ.

ఏసుక్రీస్తు జన్మదినాన జగతి అంతా రంగులను హత్తుకుంటుంది. కురిసే మంచును కేరింతలతో కోస్తుంది. చర్చ్ గంటలు గణగణ మోగుతాయి. స్తోత్రగీతాలు హోరెత్తుతాయి. కొవ్వొత్తులు రెపరెపలాడతాయి. ప్రేమ, త్యాగం, కరుణ... మనిషిని కాపాడేవి ఇవే కదా. ఇలాంటి పర్వదినంలో అలంకరణ ఎలా మిస్ అవుతాము?

క్రిస్మస్ ట్రీ

క్రిస్మస్ వేళ ప్రతి ఇంటిపై క్రిస్మస్ స్టార్ వెలుగుతుంది. అలాగే క్రిస్మస్ చెట్టు కూడా కొలువుదీరుతుంది. జన సంస్కృతి నుంచి మెల్లగా పండుగలోకి వచ్చిన చిహ్నం ఇది. శీతల దేశాలలో శీతాకాలం కడు దుర్భరంగా ఉంటుంది. జీవేచ్ఛ అడుగంటుతుంది. అందుకని అప్పటి ప్రజలు పచ్చటి పైన్ లేదా ఫర్ చెట్టు కొమ్మలను తెచ్చి ఇంటి బయట వాటిని అలంకరించేవారు. ఇది పాజిటివ్ వైబ్రేషన్స్‌ను తెస్తుందని భావించేవారు. క్రీస్తు జన్మదినం కూడా శీతాకాలంలో వస్తుంది కాబట్టి ఈ అలంకరణ మెల్లగా ఒక దేశం నుంచి మరో దేశానికి పాకి క్రిస్మస్‌తో జత కలిసింది. క్రిస్మస్ ట్రీని సతత హరిత జీవనానికీ, జీవితేచ్ఛకూ చిహ్నంగా భావిస్తారు. పచ్చగా వర్ధిల్లమనే కామన క్రిస్మస్ ట్రీ. క్రిస్మస్ పండగనాడు ఒక చర్చిలో ఏసు ప్రభువు విగ్రహం ఎదుట అందరూ ఖరీదైన కానుకలు పెడుతుంటే ఒక పేద బాలుడు ఒక పచ్చటి మొక్కను పెట్టాడట. ఆ మొక్క వెంటనే బంగారు కాంతులీనిందట. అప్పటి నుంచి నిరాడంబరమైన ఆరాధనకు గుర్తుగా క్రిస్మస్ ట్రీ వచ్చిందని ఒక కథ.





ముఖ్యమైన రంగులు నాలుగు

క్రిస్మస్ ట్రీ అలంకరణలో నాలుగు రంగులు కనపడతాయి. తెలుపు రంగు– ఇది స్వచ్ఛతకు గుర్తు. కురిసే మంచుకు కూడా. అందుకే క్రిస్మస్ ట్రీలో పత్తిని తెల్లదనానికి ఉపయోగిస్తారు. ఎరుపు రంగు– ఇది క్రీస్తు రక్తానికి, త్యాగానికి చిహ్నం. శాంటా కూడా ఈ రంగు దుస్తులనే ధరిస్తాడు. ఆకుపచ్చ రంగు– ఇది క్రీస్తు సజీవతను గుర్తు చేస్తుంది. బంగారు రంగు– ఇది సంపదకు, మానవాళికి బహుమతిగా దక్కిన ఏసు మార్గానికి గుర్తు. ఒకప్పుడు ఫర్, పైన్ చెట్ల కొమ్మలను తెచ్చే క్రిస్మస్ ట్రీని తయారు చేసేవారు. ఆ తర్వాత చైనా నుంచి కృత్రిమ చెట్లు వచ్చాయి. కేవలం క్రిస్మస్ ట్రీల కోసమే అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా దేశాలలో 25 రకాల పైన్, ఫర్ చెట్లను సాగు చేస్తున్నారు. ఇవి ఆరడుగుల ఎత్తు పెరగడానికి ఎనిమిది నుంచి పన్నెండేళ్లు పడతాయి.

ఎన్నో థీమ్‌లు

సంప్రదాయ క్రిస్మస్ చెట్టును అలంకరించడంలో కొత్తదనం కోసం రకరకాల థీమ్‌లు కూడా వచ్చాయి. మన వీలును బట్టి ఆ థీమ్‌ను ఎంచుకోవచ్చు. ఇంటికి వచ్చిన వారిని ఆశ్చర్యపరచవచ్చు.

★ **అండర్ ద సీ:** అంటే గవ్వలు, జలకన్యలో, సొరచేపలు, తాబేళ్లు... ఇలాంటి రకరకాల బొమ్మలతో అలంకరించవచ్చు ★ **రెయిన్ బో:** అంటే ఇంద్రధనుస్సులోని ఏడు రంగులు ఒక్కో దొంతరగా కిందనుంచి పై వరకూ వచ్చేలా ఆయా రంగు కాగితాలను, రిబ్బన్‌లను, లేదా క్రిస్మస్ బాల్స్ లేదా బెల్స్‌ను కట్టొచ్చు ★ **ట్రావెల్:** విహారం థీమ్‌తో మినియేచర్ బ్యాగులు, వాహనాలు, ఏరోప్లేన్‌లు, టికెట్లు, మైలు రాళ్ల బొమ్మలు.. ఇవి ఉపయోగించాలి ★ **జలపాతం:** క్రిస్మస్ ట్రీ నుంచి జలపాతాలు జారుతున్నట్టు బ్లూ రిబ్బను పాయలు పాయలుగా వేలాడగట్టాలి ★ **బెలూన్:** ఇది ఈజీ థీమ్. కొమ్మ కొమ్మకు మంచి మంచి బెలూన్లు రకరకాల సైజులవి కట్టడమే. ★ **చాక్లెట్లు:** పిల్లలను ఆకర్షించేలా క్రిస్మస్ ట్రీని ఏర్పాటు చేయాలంటే క్యాండీలు, చాకెట్లు, పిప్పరమెంట్లు, జెమ్స్ ప్యాకెట్లు... కొమ్మ కొమ్మలో దూర్చడమే. ★ **ఎర్ర పూలు:** మన దగ్గర దొరికే ఎర్రరంగు పూలు గులాబీలు కావచ్చు, చామంతులు కావచ్చు, మందారాలు కావచ్చు... వీటితో క్రిస్మస్ ట్రీని అలంకరిస్తే ఆ లుక్కే వేరు.

ఇవి కొన్ని సూచనలు. వీటిని అందుకొని మీ సొంత థీమ్‌తో ఈ క్రిస్మస్‌ను కళకళలాడించండి.
హ్యాపీ క్రిస్మస్.

● ముగ్గు ముచ్చట







ఆర్. రెడ్డి లక్ష్మి
హిందూపురం
21 చుక్కలు,
11 వచ్చేవరకు,
నందు చుక్క



గడగోజు స్రవంతి
ఈదులూరు
17 చుక్కలు,
8 వచ్చేవరకు,
మధ్య చుక్క





బి.నారాయణమ్మ
మహబూబ్‌నగర్
24 చుక్కలు, 4 వరుసలు, 4 వచ్చేవరకు, సరిచుక్క

మీరు ముగ్గులు వేస్తారా? అలా అయితే ముచ్చటైన మీ ముగ్గులను అందమైన రంగులతో కాగితం మీద పెట్టండి. చుక్కల వివరాలు, ఊరు పేరుతో సహా వాటిని మాకు పంపండి. వాటిలో మంచి ముగ్గును మీ ఫొటోతో సహా మేము ప్రచురిస్తాం.

ముగ్గులకు ఆహ్వానం



ముగ్గులు పంపవలసిన చిరునామా
ముగ్గు-ముచ్చట, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-34.
ఈ మెయిల్:
muggulu.sakshi@gmail.com

ఇంటిప్స్

- శుభ్రంగా కడిగి తుడిచిన నిమ్మకాయలకు కొద్దిగా నూనె రాసి టిష్యూ పేపర్ వేసిన బాక్స్‌లో పెట్టి రిఫ్రిజిరేటర్‌లో పెడితే ఎక్కువ రోజులపాటు తాజాగా ఉంటాయి.
- గ్లాసు నీళ్లలో కొద్దిగా వెనిగర్ వేసి టూత్‌బ్రష్‌లను నానబెట్టాలి. అరగంట తరువాత గోరువెచ్చని నీటితో కడిగితే టూత్‌బ్రష్‌లు శుభ్రపడతాయి.
- సగ్గుబియ్యం చక్కగా నానిన తరువాత నీటిని వడగట్టి ఎయిర్ టైట్ కంటైనర్‌లో వేసి రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి. ఇవి నాలుగైదు రోజులపాటు తాజాగా ఉంటాయి. అప్పటికప్పుడు సగ్గుబియ్యం నానపెట్టుకోకుండా ఇలా నిల్వచేసిన సగ్గుబియ్యాన్ని తీసుకుని వెంటనే కిచిడి, పాయసం, ఇడ్లీ, దోశల్లోకి వాడుకోవచ్చు.

వంటిల్లు

తియ్యని కమ్మని క్రిస్మస్

క్రిస్మస్ అనగానే నోరూరించే కేకులు, స్వీట్లే గుర్తు వస్తాయి ఎవరికైనా... అందుకే మీ మనసుతోపాటు నాలుక కూడా ఆ దేవుని ప్రేమంత తియ్యగా... ఆయన ఆశీర్వాదం అంత హాయిగా రుచులతో నిండాలని... మీ సమస్యలకు ఆ కరుణామయుడు ఇచ్చే సమాధానం అంత కమ్మగా కేకులు ఉండాలని కోరుకుంటూ మీ కోసం కొన్ని కొత్త కేకులు, స్వీట్ల తయారీ విధానాన్ని అందిస్తోంది మన వంటిల్లు.

అలహాబాదీ క్రిస్మస్ కేక్



కావలసినవి: మైదా – రెండు కప్పులు; పేతా స్వీట్ – రెండు కప్పులు; గుడ్లు – ఆరు; వెనీలా ఎసెన్స్–టీస్పూను; గరం మసాలా–రెండు టీస్పూన్లు; బటర్ – రెండు కప్పులు; పంచదార – పావు కప్పు, వంటసోడా – ఒకటిన్నర టీస్పూన్లు; షాజీరా – చిటికెడు; మర్మలైడ్ జెల్లీ – అరకప్పు; మిక్స్ క్యాండైడ్ ఫ్రూట్స్ – ఒకటిన్నర కప్పులు; రమ్ – రెండు కప్పులు; నెయ్యి – టీస్పూను; పంచదార (క్యారమలైజేషన్ కోసం)–ముప్పావు కప్పు; వేడినీళ్లు– అరకప్పు.

తయారీ: ● మిక్స్ క్యాండైడ్ ఫ్రూట్స్‌ను రమ్‌లో వేసి ఒకరోజంతా నానబెట్టుకోవాలి ● మరుసటిరోజు పంచదారను బ్రౌన్ కలర్‌లోకి మారేంత వరకు వేయించాలి. రంగు మారిన వెంటనే స్టవ్ ఆపేసి అరకప్పు వేడినీళ్లు పోసి కలపాలి. మరోసారి ఈ గిన్నెను మంటమీద పెట్టి పంచదార కరిగిన తరువాత దించేయాలి ● పెద్దగిన్నెలో పావుకప్పు పంచదార, బటర్ వేసి నురగ వచ్చేంత వరకు బీట్ చేయాలి ● నురగ వచ్చిన తరువాత గుడ్లసొన వేయాలి. ఒక్కో గుడ్డు సొన వేస్తూ బీట్ చేయాలి ● గుడ్లసొన చక్కగా కలిసిన తరువాత వెనీలా ఎసెన్స్, గరం మసాలా, వంటసోడా, మర్మాలేడ్ జెల్లీ, షాజీరా, నానబెట్టుకున్న మిక్స్ క్యాండైడ్ ఫ్రూట్స్ వేసి బీట్ చేయాలి ● బ్యాటర్‌లో ఉండలు లేకుండా మృదువుగా మారేంత వరకు బీట్ చేసుకోవాలి ● బేకింగ్ ట్రేకు నెయ్యి రాసి, కేక్ బ్యాటర్‌ను వేయాలి ● బేకింగ్ ట్రేను అవెన్ పెట్టి 180 డిగ్రీల వద్ద అరవై నిమిషాలు బేక్ చేస్తే ఎంతో రుచికరమైన అలహాబాదీ క్రిస్మస్ కేక్ రెడీ.

క్రిస్మస్ డిజర్ట్ బాస్కెట్



కావలసినవి: మైదా – ఒకటిన్నర కప్పులు; బటర్ – పావు కప్పు; పంచదార పొడి – రెండు టీస్పూన్లు; పాలు – అరకప్పు; ఉప్పు – పావు టీస్పూను; నూనె – డీప్‌ఫ్రైకి సరిపడా.

కోకోనట్ ఫిల్లింగ్: పచ్చికొబ్బరి తురుము – ఒకటిన్నర కప్పులు; పంచదార – కప్పు; రోజ్ ఎసెన్స్ – పావు టీస్పూను; నచ్చిన ఫుడ్ కలర్స్ – నాలుగైదు చుక్కలు.

తయారీ: ● మైదాలో పంచదార పొడి, బటర్, ఉప్పు, పాలు వేసి ముద్దలా కలిపి అరగంట నానబెట్టుకోవాలి ● నానిన పిండిని చపాతీల్లా వత్తుకోవాలి. చపాతీని మౌల్డ్స్‌లో పెట్టి చిన్న సైజు కప్పు ఆకారంలో వత్తుకోవాలి ● బాస్కెట్స్ అన్నీ రెడీ అయిన తరువాత నూనెలో డీప్ ఫ్రై చేసి పక్కన పెట్టుకోవాలి ● బాణలిలో కప్పు పంచదార, అరకప్పు నీళ్లుపోసి మరిగించాలి ● పంచదార కరిగిన తరువాత పచ్చికొబ్బరి తురుము, రోజ్ ఎసెన్స్ వేసి మీడియం మంట మీద తిప్పుతూ, నీరంతా ఇగిరిపోయిన తరువాత దించేయాలి ● ఈ మిశ్రమాన్ని మూడు భాగాలుగా వేరు చేయాలి. ఒక్కో భాగంలో ఒక్కో ఫుడ్‌కలర్‌ను వేసి కలపాలి ● ఫ్రై చేసిన ఒక్కో బాస్కెట్‌లో ఒక్కో కలర్ కొబ్బరి మిశ్రమం వేసి సర్వ్ చేయాలి.

మార్ష్ మల్లోస్



కావలసినవి: పంచదార – రెండున్నర కప్పులు; పింక్ ఫుడ్‌కలర్ – ఐదుచుక్కలు; వెనీలా ఎసెన్స్ –టీస్పూను; ఉప్పు – చిటికెడు; కార్న్‌ఫ్లోర్ కలిపిన ఐసింగ్ పంచదార – మూడు టేబుల్ స్పూన్లు; జిలాటిన్ – రెండు టేబుల్ స్పూన్లు; నెయ్యి – టీస్పూను.

తయారీ: ● పంచదారలో అరకప్పు నీళ్లుపోసి తీగ పాకం వచ్చిన తరువాత దించేసి చల్లారనివ్వాలి ● అరకప్పు నీటిలో జిలాటిన్ వేసి నిమిషంపాటు వేడిచేసి కరిగించాలి ● చల్లారిన పాకాన్ని బీటర్‌తో బాగా కలపాలి ● ఇప్పుడే కొద్దికొద్దిగా కరిగిన జిలాటిన్ మిశ్రమం కూడా వేసి కలపాలి ● పాకం, జిలాటిన్ చక్కగా కలిసిపోయిన తరువాత వెనీలా ఎసెన్స్, ఫుడ్ కలర్ కూడా వేసి మరో మూడు నిమిషాలు కలుపుకోవాలి ● ప్లేటుకు నెయ్యి రాసి.. బీట్ చేసుకున్న మిశ్రమాన్ని పోసి గంటపాటు డీప్ ఫ్రిజ్‌లో పెట్టాలి ● గంట తరువాత గట్టిపడిన మిశ్రమం పైన ఐసింగ్ పంచదార చల్లి నచ్చిన ఆకారంలో ముక్కలుగా కట్ చేసుకుంటే మార్ష్‌మాలోస్ రెడీ.

మార్జిపాన్



కావలసినవి: బాదం పప్పు పొడి – ఒకటిన్నర కప్పులు; పంచదార పొడి – రెండు కప్పులు; బాదం ఎసెన్స్ – రెండు టీస్పూన్లు; రోజ్ వాటర్ – టీస్పూను; ఫుడ్ కలర్స్ – నచ్చినవి ఏవైనా తీసుకోవచ్చు.

తయారీ: ● బాదం పప్పు పొడి, పంచదార పొడిని జల్లెడ పట్టుకుని పక్కన పెట్టుకోవాలి ● గిన్నెలో బాదం పప్పు పొడి, పంచదార పొడి వేసి కలపాలి ● ఇవి రెండు చక్కగా కలిసిపోయాక రోజ్ వాటర్, బాదం ఎసెన్స్ వేసి ముద్దలా మారేంత వరకు కలుపుకోవాలి. పిండి జారుగా ఉంటే కొద్దిగా బాదంపప్పు పొడి వేసి కలపాలి ● ఇలా రెడీ అయిన పిండి ముద్దను నాలుగు భాగాలుగా చేయాలి. ఒక్కో భాగానికి ఫుడ్ కలర్ వేసి కలిపి పది నిమిషాలు రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి ● పదినిమిషాల తరువాత ఒక్కోకలర్ పిండి ముద్దను మౌల్డ్స్‌లో వేసి నచ్చిన ఆకారంలో వత్తుకుంటే మార్జిపాన్ రెడీ.

కుల్కూస్



కావలసినవి: మైదా – కేజీ; పంచదార పొడి – అర కేజీ; సూజీ రవ్వ – పావుకేజీ; గుడ్లు – మూడు; నెయ్యి – మూడు టేబుల్ స్పూన్లు; ఉప్పు – అరటీస్పూను; వెనీలా ఎసెన్స్ – టీస్పూను; ఫుడ్ కలర్స్ – మూడు రకాలు; నూనె – డీప్‌ఫ్రైకి సరిపడా.

తయారీ: ● పెద్దగిన్నెలో మైదా, సూజీ రవ్వ, పంచదార పొడి, గుడ్ల సొనవేసి కలపాలి ● ఇప్పుడు ఉప్పు, వెనీలా ఎసెన్స్ వేసి కలపాలి. చివరిగా కొద్దికొద్దిగా నీళ్లు చల్లుకుంటూ ముద్దలా కలుపుకొని మూడు గంటలు నానపెట్టుకోవాలి ● నానిన పిండిముద్దను రంగుల సంఖ్యను బట్టి మూడు నాలుగు ముద్దలుగా చేయాలి ● ఒక్కోముద్దకు ఒక్కో ఫుడ్ కలర్‌ను కొద్దిగా వేసి కలుపుకోవాలి ● ఇప్పుడు ఒక్కో పిండి ముద్ద నుంచి కొద్దిగా పిండి తీసుకుని గవ్వల చెక్క మీద గవ్వల ఆకారంలో వత్తుకోవాలి ● అన్నీ రెడీ అయిన తరువాత డీప్ ఫ్రై చేసుకుంటే రుచికరమైన కుల్కూస్ రెడీ. వేడి వేడి కుల్కూస్ పైన పంచదార పొడి చల్లుకుని సర్వ్ చేసుకోవాలి.

సాక్షి ఫ్యామిలీ
రాజమహేంద్రవరం
శుక్రవారం ॥ 22-12-2023

యువర్స్



చేనేత్రం

● ఆర్ట్ అండ్ కల్చర్

సమాజంలో పుట్టిన కళ ఆ సమాజానికి దూరంగా ఏకాంతవాసంలో ఉండదు. సమాజాన్ని ప్రతిబింబించే అద్దం అవుతుంది. పాత చరిత్రకు కొత్త వెలుగు ఇస్తుంది.

కేరళలోని కొచ్చికి చెందిన రీమా కలింగల్ డ్యాన్సర్, కొరియోగ్రాఫర్, మమంగం డ్యాన్స్ స్టూడియో ఫౌండర్. 'నేతే' నృత్యరూపకం ద్వారా చేనేతకు దేశవ్యాప్తంగా ప్రచారం కల్పిస్తుంది. 'చేనేత కళలో మ్యూజిక్‌తో పాటు మూమెంట్ ఉంటుంది' అంటున్న రీమ వీవింగ్ ప్రాసెస్‌లోని ప్రతి దశకు నృత్యరూపకల్పన చేసింది.

'ఒక డ్యాన్సర్‌గా నేను రోజువారి జీవితానికి సంబంధించిన సాధారణ దృశ్యాలలోని అసాధారణ సౌందర్యాన్ని చూడడానికి ఇష్టపడతాను. నేతకళాకారుల పనిలోనూ నాకు ఎంతో సౌందర్యం కనిపిస్తుంది. నేతే నృత్యరూపకాన్ని చూసే ప్రేక్షకులకు చేనేత గొప్పతనం అర్థమవుతుంది' అంటుంది రీమ. 2018లో కేరళ వరదల సమయంలో సహాయకార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న రీమ దృష్టి 'చెందమంగళం'పై పడింది. ఇది చేనేత గ్రామం. నేతప్రక్రియలో ఆర్గానిక్ రిథమ్, కొరియోగ్రఫీని గ్రహించిన రీమా కలింగల్ 'నేతే' పేరుతో నృత్యరూపకాన్ని డిజైన్ చేసింది.



చైతన్య పథం

● గ్రీన్ ఇన్నోవేషన్

కొత్త విషయాలు తెలుసుకుంటే ఏమొస్తుంది? కొత్తగా ఆలోచిస్తాం. కొత్తగా ఆలోచిస్తే ఏమొస్తుంది? కొత్తదారులు కనిపిస్తాయి. కొత్త ఆవిష్కరణలు జరుగుతాయి. చైతన్య దూబే కొత్తదారులలో ప్రయాణిస్తున్నాడు. సంప్రదాయ థర్మోకోల్‌కు భిన్నంగా బయోడిగ్రేడబుల్ థర్మోకోల్ తయారు చేసి ప్రపంచ దృష్టిని ఆకర్షించాడు.

వేడుకలు, స్కూల్ ప్రాజెక్ట్‌లు, ప్యాకింగ్ అవసరాలు... మొదలైన వాటి కోసం థర్మోకోల్‌ను ఉపయోగిస్తుంటాం. స్టోర్‌రూమ్‌లలో వాడేసిన థర్మోకోల్‌లు కుప్పలుగా పడి ఉంటాయి. మన అవసరం మేరకు తప్ప వాటి గురించి అంతగా ఆలోచించం. పర్యావరణంపై వాటి ప్రభావం ఉంటుందా?

థర్మోకోల్ నాన్-బయోడిగ్రేడబుల్. థర్మోకోల్‌కు సూర్యరశ్మి తగిలి హానికరమైన వాయు కాలుష్య కారకాలు ఉత్పత్తి అవుతాయి, థర్మోకోల్ కాల్చడం వల్ల విషపూరిత రసాయన సమ్మేళనాలు విడుదల అవుతాయి. దీని ప్రభావంతో కంటి, ఊపిరితిత్తులకు సంబంధించి సమస్యలు తలెత్తుతాయి. ఇలాంటి విషయాలు తెలుసుకున్న చైతన్య ప్రత్యామ్నాయాన్ని గురించి ఆలోచించాడు. విజయం సాధించాడు.

ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో పుట్టి పెరిగిన చైతన్య బెంగళూరులో ఇంజనీరింగ్ చేశాడు. ఎంబీఏ చేసిన తరువాత బెంగళూరులోని ఏదైనా కంపెనీలో ఉద్యోగం చేయాలనుకున్నాడు. అయితే చిన్న బిజినెస్ కోర్స్ ఒకటి చేయడంతో అతడి ఆలోచనల్లో మార్పు వచ్చింది. ఉద్యోగం కాదు బిజినెస్ చేయాలి అనుకున్నాడు. ఆ కోర్స్ తన గమనాన్నే మార్చింది. కెరీర్‌కు సంబంధించి ఎన్నో అవకాశాలను పరిచయం చేసింది. పుట్టగొడుగుల పెంపకంపై ఆసక్తి పెరిగింది.

బయోడిగ్రేడబుల్ థర్మోకోల్



ఔషధ పుట్టగొడుగుల పెంపకం మొదలుపెట్టాడు. రకరకాల పుట్టగొడుగుల గురించి తెలుసుకునే క్రమంలో పుట్టగొడుగుల నుంచి లెదర్ తయారు చేసే కాన్సెప్ట్ చైతన్యను ఆకట్టుకుంది. 'ఇలాంటిదే కొత్తగా ఏదైనా చేయవచ్చా' అని ఆలోచించి పరిశోధనలు మొదలుపెట్టాడు. పరిశోధనలో భాగంగా ఐఐటీ–కాన్పూర్ వెళ్లి ప్రొఫెసర్‌లతో మాట్లాడాడు. పుట్టగొడుగులను ఉపయోగించి పర్యావరణానికి హాని కలిగించని వస్తువులను తయారుచేయాలనే ఆలోచనలో భాగంగా రూపొందించిందే సరికొత్త థర్మోకోల్.

పుట్టగొడుగులతో పాటు సహజమైన పదార్థాలతో బయోడిగ్రేడబుల్ థర్మోకోల్‌ను తయారుచేశాడు. ఇది 60 నుంచి 90 రోజుల్లో కుళ్లిపోవడం మొదలవుతుంది. దీన్ని మొక్కలకు సహజ ఎరువుగా ఉపయోగించవచ్చు.

ఈ థర్మోకోల్ తయారీకి అయిదు నుంచి ఏడు రోజులు పడుతుంది. 'మీ అవసరాలకు ఉపయోగించుకున్న తరువాత క్రష్ చేయండి. ఇది మొక్కలకు సహజ ఎరువుగా పని చేస్తుంది' అంటున్నాడు చైతన్య.

ఎప్పుడూ ఏదో ఒక కొత్త విషయం గురించి తెలుసుకోవడం, దాని గురించి లోతుగా ఆలోచించడం అంటే చైతన్యకు ఇష్టం. 29 సంవత్సరాల చైతన్య దూబే బయోటెక్ కంపెనీ 'కినోకో బయోటెక్' ప్రారంభించి ఎంటర్‌ప్రెన్యూర్‌గా మారాడు.

బయోడిగ్రేడబుల్ థర్మోకోల్ దగ్గరే ఆగిపోలేదు చైతన్య దూబే. పుట్టగొడుగుల ద్వారా విగ్రహాల తయారీకి ఉపయోగపడే పదార్థం గురించి పరిశోధనలు చేస్తున్నాడు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్(పీవోపి)కి ప్రత్యామ్నాయాన్ని కనిపెట్టే ప్రయత్నంలో ఉన్నాడు.

డు సమ్‌థింగ్ ఆఫ్ యువర్ వోన్ బ్యాట్

ఎవరు చెప్పకుండానే, ఎవరి సలహా తీసుకోకుండానే ఒక పని చేసే సందర్భంలో ఉపయోగించే మాట...డు సమ్‌థింగ్ ఆఫ్ యువర్ వోన్ బ్యాట్.

ఉదా: ఐ డిడ్‌నాట్ టెల్ ది గార్డెనర్ టు కట్ డౌన్ ది ట్రీ. హీ డిడ్ ఇట్ ఆఫ్ హిజ్ వోన్ బ్యాట్.

***

అండర్ ది వెదర్

'నాకు ఒంట్లో బాగలేదు' అని చెప్పే సందర్భంలో వాడే మాట అండర్ ది వెదర్.

ఉదా: ఐయామ్ ఫీలింగ్ ఏ బిట్ అండర్ ది వెదర్. ఐ థింక్ ఐయామ్ గెటింగ్ ఏ కోల్డ్



● అవును... ఇది నిజమే!



- యూరోపియన్ యూనియన్-ఫండెడ్ ప్రాజెక్ట్ 'ఒడెరఫా' రకరకాల సెంట్‌ల చరిత్రకు సంబంధించిన ఆన్‌లైన్ ఎన్‌సైక్లోపీడియాను క్రియేట్ చేసింది. యూరోపియన్ సంస్కృతిలో సెంట్‌లు, రోగ నిరోధక సెంటులు...మొదలైన వాటికి సంబంధించిన సమాచారం ఉంటుంది. 16వ శతాబ్దం నుంచి 20వ శతాబ్దం ప్రారంభం వరకు చారిత్రక గ్రంథాలు, చిత్రాల నుంచి వాసనలను గుర్తించడానికి, విశ్లేషించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతను ఉపయోగించారు.
- 'గాడ్‌ఫాదర్' సినిమాలో మార్లోన్ బ్రాండో చేతిలో పిల్లి కనిపిస్తుంది. అయితే ఇది స్క్రిప్ట్‌లో రాసుకున్నదేమీ కాదు. డైరెక్టర్‌కు స్టూడియోలో ఒక పిల్లి కనిపించింది. దాన్ని తీసుకొని మార్లోన్ చేతిలో పెట్టి సీన్ తీశాడు. 'గాడ్‌ఫాదర్' సినిమాలోని ఫేమస్ డైలాగులలో 'లీవ్ ది గన్, టేక్ ది కనోలి' ఒకటి. అయితే స్క్రిప్ట్‌లో మాత్రం 'లీవ్ ది గన్' అని మాత్రమే ఉండేది. ఆ తరువాత 'టేక్ ది కనోలి' చేర్చారు.

● టెక్.. టాక్



నూబియ రెడ్ మ్యాజిక్ 9 ప్రో

డిస్‌ప్లే: 6.80 అంగుళాలు
రిజల్యూషన్: 1116 x 2480 పిక్సెల్స్
రిఫ్రెష్ రేట్: 120 హెచ్‌జడ్
బరువు: 229 గ్రా.
మెమోరీ: 256జీబి 12జీబి ర్యామ్/512జీబి 16జీబి ర్యామ్
బ్యాటరీ: 6500 ఎంఏహెచ్
ఓఎస్: ఆండ్రాయిడ్ 14



హువావే మేట్‌ప్యాడ్ ప్రో 13.2

సైజ్: 13.2 అంగుళాలు ; రిఫ్రెష్ రేట్: 144 హెచ్‌జడ్
రిజల్యూషన్: 2,880 x 1,920 పిక్సెల్స్
బ్యాటరీ: 10,100 ఎంఏహెచ్ ; మెమోరీ: 256జీబి 12జీబి ర్యామ్/512జీబి 12జీబి ర్యామ్
బరువు: 580గ్రా. ; ఓఎస్: హార్మనీ ఓఎస్

మిడ్‌జర్నీ ఆల్ఫా వెర్షన్



పాపులర్ ఏఐ ఇమేజ్ జనరేటర్ 'మిడ్‌జర్నీ' తమ వెబ్‌సైట్‌కు సంబంధించి 'ఆల్ఫా' వెర్షన్‌ను ప్రారంభించింది. ప్రస్తుతం ఈ వెబ్‌సైట్ కొద్దిమందికి మాత్రమే(మిడ్‌జర్నీలో పదివేలకు పైగా ఇమేజ్‌లను జనరేట్ చేసిన వారికి) అందుబాటులో ఉంది. రాబోయే నెలల్లో మరింత మందికి అందుబాటులో తేనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఆల్ఫా మోడల్ ఎలా పనిచేస్తుందో చూపించే వీడియోను 'మిడ్‌జర్నీ' యూజర్ నిక్ సెయింట్ 'ఎక్స్'లో షేర్ చేశాడు. 'ఒక ఇమేజ్‌ను రీమిక్స్ చేయడానికి లేదా యాస్పెక్ట్ రేషియో మార్చడానికి సరైన కోడ్స్, ఇన్‌పుట్స్ తెలుసుకోవడం అవసరం. ఆల్ఫా వెర్షన్‌లో మాత్రం యూజర్ ఫ్రెండ్లీ స్లైడర్‌లు ఉపయోగపడతాయి. ఇమేజ్ యుఆర్‌ఎల్‌ను గ్రాబ్ చేయడానికి బదులు క్లిక్ చేస్తే సరిపోతుంది' అని రాశాడు నిక్.

గూగుల్ క్రోమ్ స్పీడప్ చేయడానికి...

పాపులర్ ఇంటర్నెట్ బ్రౌజర్ 'గూగుల్ క్రోమ్'ను వేగవంతం చేయడానికి 'హార్డ్‌వేర్ ఎక్సలరేషన్' ఫీచర్ ఉపయోగపడుతుంది. దీని కోసం...

1. క్రోమ్ లాంచ్ చేసి స్క్రీన్ టాప్‌రైట్‌లో కనిపించే త్రీ-డాట్ బటన్ క్లిక్ చేయాలి.
2. 'సెట్టింగ్స్'ను క్లిక్ చేసి లెఫ్ట్ ప్యానెల్‌లోని 'సిస్టమ్' ట్యాబ్‌లోకి వెళ్లాలి.
3. 'యూజ్ హార్డ్‌వేర్ ఎక్సలరేషన్ వెన్ అవైలబుల్' ఆప్షన్ కనిపిస్తుంది. దీన్ని ఆన్ చేసి క్రోమ్‌ను రీలాంచ్ చేయాలి.



వాట్సాప్ చాట్స్ లాక్ చేయడానికి...

1) యాప్ ఓపెన్ చేసి లాక్ చేయాలనుకున్న కాన్వర్‌జేషన్‌ను లాంగ్-ప్రెస్ చేయాలి. 2) స్క్రీన్ టాప్ రైట్‌లో కనిపించే త్రీ-డాట్ మెనూను ప్రెస్ చేయాలి
3) లాక్ చాట్-ట్యాప్
4) 'కంటిన్యూ' బటన్‌ను క్లిక్ చేయాలి
5) లాక్‌డ్ చాట్స్‌ను క్విక్‌గా అన్‌లాక్ చేయడానికి యూజర్‌లు 'సీక్రెట్ కోడ్'ను కూడా ఏర్పాటు చేసుకోవచ్చు.

సినిమా

అణచగనే పుడతాడు రాజే ఒకడు..


● ప్రభాస్

'విజయ్.. యస్ టీచర్... నేను నేర్పించిన పాట గుర్తుంది కదా.. పాడు...' అనే డైలాగ్స్‌తో మొదలై... 'ప్రతి గాథలో రాక్షసుడే హింసలు పెడతాడు. అణచగనే పుడతాడు రాజే ఒకడు.. శత్రువునే కడ తేర్చే పనిలో మన రాజు.. హింసలనే మరిగాడు.. మంచిని మరిచే...' అంటూ సాగుతుంది 'సలార్' సినిమాలోని 'ప్రతి గాథలో..' పాట. ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రెండు భాగాలుగా విడుదల కానున్న 'సలార్' తొలి భాగం 'సలార్: సీజ్ ఫైర్' చిత్రంలోని పాట ఇది. శ్రుతీహాసన్ నాయికగా నటించిన ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్, ఈశ్వరీ రావు, జగపతిబాబు, టీనూ ఆనంద్ కీలక పాత్రలు పోషించారు. విజయ్ కిరగందూర్ నిర్మించిన 'సలార్: సీజ్‌ఫైర్' చిత్రం నేడు విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలోని 'ప్రతి గాథలో..' పాట లిరికల్ వీడియోను గురువారం విడుదల చేశారు. తెలుగు వెర్షన్‌కు కృష్ణకాంత్ లిరిక్స్ అందించగా, బాల గాయనీ గాయకులు ఈ పాటను పాడారు. ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్.


● రాజ్ తరుణ్, నాగార్జున, 'అల్లరి' నరేశ్

సెట్స్‌లో నా సామిరంగ

నా సామిరంగ... డ్యాన్స్ అంటూ సెట్స్‌లో రెచ్చిపోతున్నారు నాగార్జున, 'అల్లరి' నరేశ్, రాజ్ తరుణ్. కొరియోగ్రాఫర్ విజయ్ బిన్నీని దర్శకుడిగా పరిచయం చేస్తూ, నాగార్జున హీరోగా నటిస్తున్న యాక్షన్ ఫిల్మ్ 'నా సామిరంగ'. 'అల్లరి' నరేశ్, రాజ్ తరుణ్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో ఆషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. పవన్‌కుమార్ సమర్పణలో శ్రీనివాసా చిట్టూరి నిర్మిస్తున్న ఈ చిత్రం సంక్రాంతికి విడుదల కానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ఓ సెట్‌లో నాగార్జున, 'అల్లరి' నరేశ్, రాజ్ తరుణ్‌లతో పాటు 300మంది డ్యాన్సర్స్ పాల్గొంటుండగా, టైటిల్ సాంగ్‌ను చిత్రీకరిస్తున్నారు. చిత్ర సంగీతదర్శకుడు ఎంఎం కీరవాణి స్వరపరచిన ఈ పాటకు చంద్రబోస్ సాహిత్యం అందించారు.

బర్త్ డే స్పెషల్

'ఆనందో బ్రహ్మ', 'యాత్ర' చిత్రాల ఫేమ్ మహీ వి. రాఘవ్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'యాత్ర 2'. ఈ చిత్రంలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి పాత్రలో మమ్ముట్టి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాత్రలో జీవా నటిస్తున్నారు. త్రీ ఆటమ్ లీవ్స్, వి సెల్యులాయిడ్, శివ మేక నిర్మిస్తున్న 'యాత్ర 2' 2024 ఫిబ్రవరి 8న విడుదల కానుంది. కాగా గురువారం (డిసెంబర్ 21) వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజుని పురస్కరించుకుని వైఎస్ జగన్ పాత్రలో నటిస్తున్న జీవా లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా మహీ వి. రాఘవ్ మాట్లాడుతూ ''వైఎస్ రాజశేఖర రెడ్డి పాదయాత్ర నేపథ్యంలో తెరకెక్కిన 'యాత్ర' సినిమా ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ చిత్రానికి కొనసాగింపుగా 'యాత్ర 2' రూపొందుతోంది. 2009 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రాజకీయ ఘటనలు, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిగారు ప్రజా నాయకుడిగా ఎదిగిన తీరుని 'యాత్ర 2'లో చూపిస్తున్నాం. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ''యాత్ర'ని 2019 ఫిబ్రవరి 8న విడుదల చేశాం. ఇప్పుడు 'యాత్ర 2'ని కూడా అదే తేదీన (2024 ఫిబ్రవరి 8) ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నాం'' అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: మధి, సంగీతం: సంతోష్ నారాయణన్.


● జీవా, మమ్ముట్టి

స్టూడెంట్

'సూరరై పోట్రు' (తెలుగులో 'ఆకాశం నీ హద్దురా!') వంటి విజయవంతమైన చిత్రం తర్వాత హీరో సూర్య, దర్శకురాలు సుధ కొంగర కాంబినేషన్‌లో మరో సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్, నజ్రియా ఫాహద్, విజయ్ వర్మ కీలక పాత్రలు పోషించనున్నారు. పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమా 1970 నేపథ్యంలో ఉంటుందని, సూర్య క్యారెక్టర్‌లో డిఫరెంట్ షేడ్స్ ఉంటాయని, అందులో ఒకటి స్టూడెంట్ రోల్ అని కోలీవుడ్ సమాచారం. ఫిబ్రవరిలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఆరంభం కానుందట. 2డీ ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మించనున్న ఈ చిత్రం 2025లో విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.


● సూర్య



● త్రిప్తి దిమ్రి

నిద్రలేని రాత్రులు గడుపుతున్నా!

'యానిమల్' సినిమాతో ఒక్కసారిగా ట్రెండింగ్ స్టార్ అయ్యారు బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి దిమ్రీ. సోషల్ మీడియాలో ఆమెకు విపరీతమైన ఫాలోయర్స్ పెరిగిపోయారు. ఈ సడన్ స్టార్‌డమ్ గురించి త్రిప్తి దిమ్రీ స్పందిస్తూ– ''ప్రేక్షకులు, అభిమానుల నుంచి నాకు లభిస్తున్న ప్రేమ ఆనందాన్నిస్తోంది. ఈ అనుభూతి ఎంతో ప్రత్యేకంగా అనిపిస్తోంది. చెప్పాలంటే నా మొబైల్ ఫోన్ మెసేజ్‌లతో మోగుతూనే ఉంది. చివరికి ఈ మెసేజ్‌ల వల్ల నేను నిద్ర లేని రాత్రులు గడపాల్సి వస్తోంది. అన్ని వస్తున్నాయి. అవి చదువుతూ రాత్రి సమయాన్ని గడిపేస్తున్నాను. కానీ ఇది బాగుంది. ఇక రణ్‌బీర్ కపూర్ అమేజింగ్ యాక్టర్. చాలా సపోర్టివ్. రష్మికా మందన్నా కూడా చాలా కో-ఆపరేటివ్'' అని చెప్పుకొచ్చారు. రణ్‌బీర్ కపూర్, రష్మికా మందన్నా హీరో హీరోయిన్లుగా, త్రిప్తి దిమ్రీ, బాబీ డియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రల్లో సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందిన 'యానిమల్' సినిమా ఈ నెల 1న విడుదలైన విషయం తెలిసిందే. సూపర్ హిట్ టాక్‌తో ఈ చిత్రం దూసుకెళుతోంది.

డేట్ ఫిక్స్

హీరో సందీప్ కిషన్, దర్శకుడు వీఐ ఆనంద్ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఫ్యాంటసీ అడ్వెంచరస్ మూవీ 'ఊరు పేరు భైరవకోన'. ఈ చిత్రంలో వర్షా బొల్లమ్మ, కావ్యా థాపర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అనిల్ సుంకర సమర్పణలో ఏకే ఎంటర్‌టైన్మెంట్స్‌పై రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. చివరి దశకు చేరుకున్న ఈ సినిమా చిత్రీకరణ హైదరాబాద్‌లో జరుగుతోంది. కాగా ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 9న విడుదల చేయనున్నట్లు గురువారం చిత్ర యూనిట్ ప్రకటించింది. ''ఊరు పేరు భైరవకోన'లో సూపర్ నేచురల్ ఎలిమెంట్స్ ఉన్నాయి. ఈ చిత్రం ప్రేక్షకులను అలరిస్తుంది'' అని యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: శేఖర్ చంద్ర.


● సందీప్ కిషన్

నవరసాల రాఘవ రెడ్డి


● శివ కంఠమనేని, రాశి

శివ కంఠమనేని హీరోగా, రాశి, నందితా శ్వేత ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'రాఘవ రెడ్డి'. సంజీవ్ మేగోటి దర్శకత్వం వహించారు. స్పేస్ విజన్ నరసింహా రెడ్డి సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బ్యానర్‌పై కేఎస్ శంకర్ రావ్, జి. రాంబాబు యాదవ్, ఆర్. వెంకటేశ్వరరావు నిర్మించిన ఈ సినిమా జనవరి 4న విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్‌ను నటుడు, నిర్మాత మురళీ మోహన్ విడుదల చేశారు. సంజీవ్ మేగోటి మాట్లాడుతూ– ''యాక్షన్, డ్రామా, థ్రిల్లర్ అంశాలతో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమాను తెరకెక్కించాం'' అన్నారు. ''మధురపూడి గ్రామం అనే నేను' చిత్రంలో నా పాత్ర రగ్డ్‌గా ఉంటుంది. 'రాఘవ రెడ్డి'లో సిన్సియర్, స్ట్రిక్ట్ ప్రొఫెసర్‌గా నటించాను. చక్కటి విందు భోజనంలా నవరసాలున్న సినిమా ఇది'' అన్నారు శివ కంఠమనేని. ''మా బ్యానర్ నుంచి వస్తోన్న మూడో సినిమా ఇది. మా చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలి'' అన్నారు వెంకటేశ్వరరావు. ఈ ట్రైలర్ విడుదల వేడుకలో నటి అన్నపూర్ణ, దర్శకుడు నీలకంఠ, సంగీతదర్శకుడు సుధాకర్ మారియో, ఎడిటర్ ఆవుల వెంకటేశ్, వరా ముళ్లపూడి, నటుడు అజయ్ ఘోష్ మాట్లాడారు. ఈ చిత్రానికి సంగీతం: సంజీవ్ మేగోటి– సుధాకర్ మారియో, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఘంటా శ్రీనివాసరావు.

హిట్ అయితే పెద్ద సినిమానే

- సుమన్

''ప్రేక్షకుల సహకారంతో 40 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నాను. చిన్న, పెద్ద సినిమాలనేవి ఉండవు. హిట్ అయితే పెద్ద సినిమా.. ఫట్ అయితే చిన్న సినిమా. 'విక్టర్ ది నెక్ట్స్ గాడ్' సినిమాలో 200 మంది నటీనటులకు చాన్స్ ఉండటం హ్యాపీ. నూతన సాంకేతిక నిపుణులకు కూడా అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను'' అని సుమన్ అన్నారు. నూతన నటీనటులతో ప్రీతమ్ దర్శకత్వం వహించనున్న చిత్రం 'విక్టర్ ది నెక్ట్స్ గాడ్'. అమేజింగ్ గ్లోబల్ మూవీ మేకర్స్‌పై రూపొందనున్న ఈ సినిమా టైటిల్ లోగో లాంచ్ వేడుకని హైదరాబాద్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సుమన్ టైటిల్ లోగోని రిలీజ్ చేశారు. ప్రీతమ్ మాట్లాడుతూ– ''ఇదొక సందేశాత్మక చిత్రం. 4 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా రానుంది. ఏడు దేశాల్లో చిత్రీకరణ జరపనున్నాం'' అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: జాకీ–రవి, సంగీతం: రమేష్ ముక్కెర, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బీఏ వర్మ.



● ప్రీతమ్, వేణుగోపాల చారి, సుమన్